ప్రజాశక్తి

బుధవారం 4 జూన్ 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

నగర పాలక సంస్థలో

రూ.కోట్లు కొట్టేసే ప్లాన్ !

◆ ఏటా వరంగా మారుతున్న 'డీ సిల్టింగ్' పనులు ◆ రూ.6 కోట్ల పనులకు తాజాగా టెండర్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

నగరంలోని డ్రెయినేజీల్లో పేరుకుపోయిన బురద (డీ-సిల్టింగ్) పనులంటే చాలు జివిఎంసి ఇంజినీరింగ్ విభాగంలో ఫైళ్లు చకచకా కదిలిపోతాయి. అప్పటివరకూ టెండర్లు ఖరారు కాకపోయినా, పనులకు సిబ్బంది లేకున్నా, జోన్‌లలో అవసరమైన యంత్ర పరికరాలు లేకపోయినా, ఆయా ప్రదేశాల్లో పనులు అప్పటికే గుర్తించకున్నా సరే డ్రెయినేజీల్లో లక్షల టన్నుల్లో పేరుకుపోయిన బురదను తీసేసినట్లు కాగితాలపై దర్శనమిస్తాయి. ఇదే మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ (జివిఎంసి) ఇంజినీరింగ్ విభాగ అధికారుల మాయాజాలం. ప్రజారోగ్య శాఖ ద్వారా చేపట్టే ఈ డీ సిల్టింగ్ పనుల్లో ఏటా రూ.కోట్లును 'ఉఫ్' అంటూ ఊదేస్తున్నారు. తాజాగా జివిఎంసి పరిధిలోగల 8 జోన్లలో శరవేగంగా పనులు పూర్తికి సన్నాహాలు చేస్తూ రూ.కోట్లు కొల్లగొట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్న వైనం బట్టబయలైంది.

కాలువల్లో పూడిక తొలగిస్తున్న సిబ్బంది

ఏటా ఇదే తంతుగా డీ సిల్టేషన్ ప్రోగ్రాం

జివిఎంసి పబ్లిక్ హెల్త్ విభాగంలో మెషిన్‌లు ఎక్కడ, ఎన్ని ఉన్నాయి ? సంవత్సరం పొడవునా ఎన్ని డ్రెయిన్లలో డీ సిల్టేషన్ చేస్తున్నారు ? ఇలా డీ సిల్ట్ చేసిన బురద వేల టన్నులను ఎక్కడ వేస్తున్నారు ? ఎన్ని క్యూబిక్ మీటర్లను ప్రోసెసింగ్‌కు ఎక్కడకు పంపిస్తున్నారన్న విషయాలపై సోషల్ ఆడిట్ జరిగిన దాఖలా లేదన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. జివిఎంసి పరిధిలోగల జోన్లలో సామాజిక ఆడిట్ జరగకుండానే రూ.కోట్లు ఖర్చవుతున్న సందర్భాలు ఏటా చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల కాలంలో పనులను పరిశీలిస్తే మే నెలలో వర్షాలు కురవక ముందు వరకూ జివిఎంసి పరిధిలోగల జోన్లలో పనుల కోసం టెండర్లు పిలవలేదని తెలుస్తోంది. వర్షాలు పడ్డాక టెండర్లు పిలవడం, కొన్ని పనులు జరిగిపోవడం వంటి అంశాలతో జివిఎంసి అధికారులు నివేదికలు తయారు చేసి ఎంఎయుడి (మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్) అధికారులను సైతం ఆశ్చర్యపరిచినట్లు మిగతా 2లో..

ఉక్కు కార్మికులపై

ఎమ్మెల్యే పల్లా అసత్య ప్రేలాపనలు ఆపాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :

ఉక్కు కార్మికులపై గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అసత్య ప్రేలాపనలు ఆపాలని విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంటు పర్మినెంటు, కాంట్రాక్టు కార్మికులపై పల్లా చేసిన అవమానకర, అభ్యంతకర వ్యాఖ్యలను ఖండించారు. మంగళవారం జగదాంబ వద్దగల సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు, వైస్ ఛైర్మన్లు ఎం.మన్మథరావు, బి.నాగభూషణం, ఎన్.కనకా రావు మాట్లాడారు. స్టీల్ ప్లాంటులో కార్మికుల సంఖ్య ఎక్కువైపోయిందని ఎమ్మెల్యే పల్లా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. నాడు ప్లాంటు 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తికి 18 వేల మంది పర్మినెంటు, 20 వేల మంది కాంట్రాక్టు కార్మికులను నియమించారన్నారు. ఇప్పుడు పర్మినెంటు కార్మికులు 10,943 మంది మాత్రమే ఉన్నారన్నారు. కాంట్రాక్టు కార్మికులు 12,500 మంది ఉండగా కార్మిక చట్టాలను తుంగలో తొక్కి ఇటీవల 4 వేల మందిని కర్కశంగా తొలగించారన్నారు. నేడు రెండు బ్లాస్ట్ ఫర్నేస్‌లు నడుస్తున్నాయని, మూడోది ప్రారంభిస్తే వేల మంది కార్మికులు అదనంగా అవసరమవుతారని తెలిపారు. తొలగించిన కార్మికులందరినీ విధుల్లో పెట్టించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే అయిన పల్లాకు ఉండాలన్నారు. ఓట్లు కోసం, ఎమ్మెల్యే పదవి కోసం నాడు కార్మిక కుటుంబాలకు ఆయన హామీలు ఇచ్చారని, గెలిచాక వారిని గాలికొదిలేశారని దుయ్యబట్టారు. ఉక్కు నిర్వాసితుల మీద పల్లాకు ఏమాత్రం అభిమానం, చిత్తశుద్ధి ఉన్నా ప్లాంట్‌లో ఖాళీగా ఉన్న ఆరు వేల పర్మినెంట్ ఖాళీ పోస్టులలో వారిని భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వ నిర్బంధం మీద ఆందోళన వ్యక్తం చేసిన కూటమి నేతలు నేడు అధికారం చేపట్టి అదే నిర్భంధాన్ని ప్రయోగిస్తున్నారన్నారు. ఉక్కు నాయకులను, కార్మికులను అరెస్టు చేస్తున్నారని, అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. పల్లా శ్రీనివాసరావు టిడిపి రాష్ట్ర అధ్యక్షునిగా, గాజువాక ఎమ్మెల్యేగా వుండి తన పరిధిలోని విశాఖ ఉక్కు కార్మికులపై నిర్భంధం, తొలగింపులు ఆపకపోవడం సిగ్గుచేటు అన్నారు.

ఇప్పటికైనా ఆయన బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. ప్లాంటుకు సొంత గనులు సాధించి, పూర్తి ఉత్పత్తితో నడిచే చర్యలు చేపట్టాలని, స్టీల్‌ప్లాంట్ అమ్మకం రద్దు చేస్తున్నట్లు కేంద్రంతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

మీడియా సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఐద్వా జిల్లా కార్యదర్శి వై.సత్యవతి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్.రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వెంకటరమణ, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు ఎం.చంటి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మోదకొండమ్మ జాతర

▶ వార్త 8లో..

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా కుమార్‌రాజు

▶ వార్త 8లో..

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో దక్ష్ తయాలియాకు 15వ ర్యాంకు

▶ వార్త 8లో..

పరవాడ మండలం గొర్లివానిపాలెంలో నిరసన తెలుపుతున్న ఉపాధి హామీ కూలీలు

ఉపాధి హామీ వేతన బకాయిలు చెల్లించాలి

అనకాపల్లి జిల్లాలో పలుచోట్ల నిరసనలు వార్త 5లో..

ఆటిజం పిల్లలకు నైపుణ్య కేంద్రాలు

◆ యలమంచిలి, నర్సీపట్నంలో ఏర్పాటు

◆ గదులు, పరికరాలకు రూ.27 లక్షల చొప్పున మంజూరు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో ఆటిజంతో బాధపడుతున్న పిల్లల్లో నైపుణ్యం పెంపొందించేందుకు రెండు ఆటిజం ప్రత్యేక కేంద్రాలు మంజూరయ్యాయి. రాష్ట్ర వ్యాపితంగా 125 ఆటిజం కేంద్రాలు ఏర్పాటుకానుండగా వీటిలో అనకాపల్లి జిల్లాలోని యలమంచిలి, నర్సీపట్నం మున్సిపాల్టీల్లో నిర్మాణానికి రూ.27 లక్షలు చొప్పున ప్రభుత్వం కేటాయించింది. గదుల నిర్మాణం, ఆటిజం పిల్లలకు మానసిక వికాసం కల్పించే కార్యక్రమాల నిర్వహణకు సరిపడా స్థలమున్న పిఎం శ్రీ పాఠశాలల్లో ఈ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది. పిల్లలు, పరికరాలకు రెండేసి గదులు నిర్మించనున్నారు. జిల్లాలోని 24 మండలాల్లో మండలానికి ముగ్గురు నుంచి నలుగురు పిల్లలు, జిల్లా మొత్తంగా 80 మంది ఆటిజంతో బాధపడుతున్నట్లు గుర్తించారు.

వీరికి ప్రత్యేక నైపుణ్యాలు పెంపొందించడానికి, సమగ్ర శిక్ష నిర్వహిస్తున్న భవిత సెంటర్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో చురుగ్గా వున్నవారికి శిక్షణ ఇవ్వనున్నారు. 5 నుంచి 15 ఏళ్ల మధ్య ఆటిజం పిల్లల మానసిక స్థితి ఒక్కోలావుంటుంది. వయస్సు రీత్యా పెరుగుదల వున్నప్పటికీ వీరు ఒకచోట కుదురుగా కూర్చోకపోవడం, చెప్పింది వినకపోవడం, సరిగా గుర్తు పట్టలేకపోవడం వంటి పలు సమస్యలతో బాధ పడుతున్నారు. ఎదుటవారు చెప్పింది వినకపోవడం, కళ్లల్లోకి చూసి మాట్లాడకపోవడం, ఒకచోట నిలబడకపోవడం, క్లాసులో సరిగా కూర్చోకపోవడం, మిగతా 2లో..

త్వరలో విధివిధానాలు

త్వరలో ఆటిజం కేంద్రాల నిర్వహణ విధివిధానాలు రానున్నాయి. దీని ప్రకారం కేంద్రాలను ఏర్పాటుచేసి అమలు చేయనున్నాం. ఆటిజం పిల్లలకు ప్రత్యేక గదులు, పరికరాలు ఏర్పాటు చేయనున్నాం.

డాక్టర్ ఆర్.జయప్రకాష్, ఎపిసి సమగ్ర శిక్ష

చైతన్యపూరితం.. ఆదివాసీ జీపుజాతా

గిరి గ్రామాల్లో అపూర్వ ఆదరణ

ప్రత్యేక డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని నాయకుల డిమాండ్

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్‌సిలో షెడ్యూల్డ్ ప్రాంత టీచర్ పోస్టులను మినహాయించి, ఆదివాసీ స్పెషల్ డిఎస్‌సి ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన తలపెట్టిన జీపుజాతా మంగళవారం రంపచోడవరం డివిజన్‌లో చైతన్యపూరితంగా సాగింది. అడ్డతీగల, రంపచోడవరం, చింతూరు, విఆర్.పురం, కూనవరం మండలాల మీదుగా సాగుతూ రాత్రికి ఎటపాకకు చేరుకుంది. అన్నిచోట్లా ఈ యాత్రకు విశేష స్పందన లభించింది.

తొలుత అడ్డతీగల మండలం డి.భీమవరం పంచాయతీ నిమ్మల పాలెం గ్రామానికి ఈ యాత్ర చేరుకుంది. అనంతరం రంపచోడవరం మీదుగా చింతూరుకు వెళ్లింది. లక్కవరం గ్రామంలో స్థానికులు ఘన స్వాగతం పలికారు. చింతూరు ప్రధాన కూడలి వద్ద అమరవీరుల సెంటర్‌లో ఆదివాసీ అమరవీరులైన గంటం దొర, మల్లు దొర, కొమరం భీమ్, అల్లూరి సీతారామరాజుల విగ్రహాలకు యాత్రా బృందం ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అక్కడ జరిగిన కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకు శత శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. గత నెల 31న సీతంపేట ఐటిడిఎ వద్ద ప్రారంభమైన తమ జీపు జాతా ఆదివాసీ యువతను కదిలిస్తూ బుధవారం కెఆర్.పురం ఐటిడిఎ వద్ద ముగుస్తుందని తెలిపారు. అక్కడ జరిగే సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

జాతాలో మాట్లాడుతున్న కిల్లో సురేంద్ర

అనంతరం విఆర్.పురం మండలం చొప్పల్లి గ్రామానికి జాతా చేరుకోగా ఘన స్వాగతం లభించింది. తదుపరి సోములగూడెం, ఉన్నవారిగూడెం, రేఖపల్లి గుండా సాగింది. మండల కేంద్రంలోని మూడు రోడ్ల రేఖపల్లి జంక్షన్ వద్ద గిరిజన సంఘం మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ అధ్యక్షతన సభ నిర్వహించారు.

మొదటి పేజీ తరువాయి..

నగర పాలక సంస్థలో రూ.కోట్లు కొట్టేసే ప్లాన్ !

జివిఎంసిలో తాజాగా చర్చసాగుతోంది.

రూ.608 లక్షల పనులకు తాజా టెండర్లు

సుమారు రూ.6 కోట్ల అంచనాలతో జివిఎంసి ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఎనిమిది జోన్లలో ప్రజారోగ్య శాఖ ద్వారా 93 పనులకు టెండరు పిలిచినట్లు తెలుస్తోంది. సుమారు ఒక లక్షా 61 వేల 431 మీటర్ల మేరకు డ్రెయిన్లలో డీ సిల్టింగ్ పనులను చేయాల్సి ఉంది. జూన్ 2 నాటికి 4563 మీటర్ల డ్రెయినేజీల్లో 35 వేలా 784 మీటర్ల డీ సిల్టేషన్ చేశారని ఇంజినీరింగ్ అధికారుల నివేదిక ద్వారా తెలుస్తోంది. ఇంకా లక్షా 25 వేలా 600 మీటర్ల వరకూ పొడవులో డీ సిల్టేషన్ పనులు జరగాల్సి ఉంది. డీ సిల్టేషన్ పనులంటేనే అత్యంత సునాయాసంగా అయిపోయినట్లు నివేదికలను ఇంజినీరింగ్, ప్రజారోగ్య శాఖ అధికారులు సిద్ధం చేసెయ్యడం చూస్తుంటే ఏటా రూ.కోట్లలో ఈ పనుల్లో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయన్నది స్పష్టమవుతోంది. రెగ్యులర్‌గా పారిశుధ్య కార్మికులు నిర్వహించే పనులను సైతం ప్రజారోగ్య శాఖ ఇంజినీరింగ్ విభాగం తమ ఖాతాలో వేసుకోవడం కొనసాగుతోంది. ఇటీవల వర్షాలకు నగరంలోని పలు జోన్లలో డ్రెయినేజీల్లో బురద చాలా వరకూ కొట్టుకు వెళ్లిపోయాక డీ సిల్టింగ్ పనులు జివిఎంసిలో త్వరితగతిన సాగిపోతున్నట్లు నివేదికలు సిద్ధమవుతుండటం గమనార్హం. కోడి వ్యర్థాల సేకరణ, రవాణాలో అవినీతి వ్యవహారంపై ఈ నెల 6న జరిగే కౌన్సిల్‌లో ఏ రకంగానైతే చర్చకు కార్పొరేటర్లు సిద్ధపడుతున్నారో డీ సిల్టింగ్ పనులపైనా ఆరా తీయనున్నట్లు తెలుస్తోంది.

ఆటిజం పిల్లలకు నైపుణ్య కేంద్రాలు

బయటకు వెళ్లిపోవడం వంటి లక్షణాలు కలిగిన పిల్లలను సాధారణ స్థితికి తీసుకురావడం, వారి పని వారు చేసుకునేలా తయారు చేయడం ఈ కేంద్రాల ప్రత్యేకత. అత్యంత ఖరీదైన ఈ తరహా కేంద్రాలను ప్రయివేటు సంస్థలు నిర్వహిస్తున్నాయి. ఆ కేంద్రాలకు పేద కుటుంబాల్లోని ఆటిజం పిల్లలను పంపించలేని పరిస్థితివుంది. ప్రభుత్వమే ఆటిజం కేంద్రాల ఏర్పాటుకు ముందుకురావడంతో పేద ఆటిజం పిల్లలకు మేలు జరగనుంది.

అయితే, నర్సీపట్నం, యలమంచిలిలలో ఏర్పాటుచేసే ప్రత్యేక కేంద్రాలకు గ్రామాల నుంచి ఆటిజం పిల్లల రాకపోకలకు రవాణా సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించాల్సివుంది. 15 ఏళ్లలోపు ఆటిజం పిల్లల మానసిక స్థితి, వెనుకబాటు ఆధారంగా కేటగిరీల వారీగా విభజించి ప్రత్యేక తర్ఫీదు ఇచ్చేలా నిబంధనలు రూపొందించాలి. ఈ విద్యా సంవత్సరం నుంచి ఆటిజం కేంద్రాలు ప్రారంభించే విషయమై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సివుంది.

9న కేన్సర్ నియంత్రణ వ్యాక్సిన్ శిబిరం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షిరీన్ రహమాన్ సహకారంతో ఈ నెల 9న జర్నలిస్టుల కుటుంబాల్లోని ఆడ పిల్లలకు తుది విడత కేన్సర్ నియంత్రణ ఉచిత వ్యాక్సిన్ వేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోతుమహంతి నారాయణ్, జి.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దక్షిణ నియోజకవర్గంలోని ఎవిఎన్ కళాశాల ఎదురుగా ఉన్న చైతన్య స్రవంతి కార్యాలయం ఆవరణలో ఈ వ్యాక్సిన్ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరు నెలల క్రితం తొలి విడత వ్యాక్సిన్ వేసుకున్న జర్నలిస్టులకు చెందిన ఆడ పిల్లలు ఈ తుది విడత వ్యాక్సిన్ వేసుకోవాలని కోరారు.

బాదంతో రోగనిరోధక శక్తి పెంపు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రోగనిరోధకశక్తి పెరగడానికి బాదం తరహా పోషకాలు కలిగిన ఆహారాన్ని రోజూ తీసుకోవాలని పోషకాహార నిపుణురాలు డాక్టర్ రోహిణి పాటిల్ సూచించారు. స్థానిక హోటల్‌లో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఇన్ఫెక్షన్లు కారణంగా తరచుగా దగ్గు, జలుబు, జీర్ణసమస్యలు వంటి అనేక ఆరోగ్య సవాళ్లు ఎదురవుతాయన్నారు. బాదం, పసుపు, అల్లం వంటి పోషకాలు అధికంగా ఉండే సూపర్‌ఫుడ్‌లను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా రోగనిరోధకశక్తిని బలోపేతం చేసుకోవటంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో గణనీయంగా తోడ్పడుతుందన్నారు. కాలిఫోర్నియా బాదం ముఖ్యమని దీనిలో పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు.

రోడ్డు నిర్మించాలని రాస్తారోకో

ప్రజాశక్తి - ఎటపాక : రోడ్లు నిర్మించాలంటూ ఐదు రోజులుగా నిర్వ:హిస్తున్న రిలే నిరాహార దీక్షలో భాగంగా మంగళవారం గుండాల కాలనీ ప్రజలు సిపిఎం నాయకత్వంలో గుండాల నుండి భద్రాచలం వెళ్లే రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. గత 15 సంవత్సరాలుగా రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని రోడ్లు వేసే వరకూ పోరాటం విరమించమని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఐ.వి. మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారుల తీరును ఐ.వి. తప్పు పట్టారు. పై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి త్వరగా రోడ్డు నిర్మాణానికి చొరవ చూపాలని ఐ.వి. అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటి సభ్యులు ఇరపా సత్యం, పార్టీ నాయకులు సోయం వీరమ్మ, తోట శ్రీను, ఎన్.సుధాకర్, పసుపులేటి ప్రవీణ్, బండారు స్టాలిన్, భరణి కుమారి, సరియం లక్ష్మి పాల్గొన్నారు.

రైల్వేటికెట్ కన్ఫర్మేషన్‌కు కొత్త ఫీచర్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : భారత రైల్వేలో టికెట్లు రిజర్వేషన్ చేయించుకున్న ప్రయాణికులకు సీట్ల లభ్యతకు సంబంధించి ఒక ప్రత్యేకమైన ఫీచర్‌ను మేక్ మై ట్రిప్ అందుబాటులోకి తీసుకువచ్చిందని ఆ సంస్థ ప్రతినిధి రాజేష్ తెలిపారు. మంగళవారం రైల్వేస్టేషన్‌లోని మొదటి ప్లాట్ ఫామ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు 60 రోజులు ముందుగా రిజర్వేషన్ చేసుకున్న టికెట్లకు సంబంధించి 40 శాతం టికెట్లు కచ్చితంగా కన్ఫర్మ్ అవుతాయని ఆ తర్వాత మిగిలిన టికెట్ల కన్ఫర్మేషన్‌పై ప్రయాణికుల్లో తీవ్ర ఆందోళన ఉంటుందని ఈ సమస్యను పరిష్కరించేందుకుగాను సాంకేతికను ఉపయోగించి పరిష్కారాన్ని తాము కనుగొన్నామన్నారు.

ప్రతి రైలుకు ప్రయాణ తేదీకి ముందు 13 రోజుల నుండి వెయిటింగ్ లిస్టు ప్రారంభం అవుతుందని 20 రోజులకు ముందు రిజర్వేషన్ చేసుకున్న టికెట్లు మాత్రమే కన్ఫర్మ్ అవుతున్నాయని ఈ సమస్యలన్నీటికి చెక్ పెడుతూ తమ సంస్థ ఒక ప్రత్యేకమైన ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చామని ఈ ఫీచర్ ద్వారా తమ టికెట్లు కన్ఫర్మ్ అవుతాయో లేదో ఖచ్చితంగా తెలుస్తుందని ఆయన అన్నారు. కావున ఈ ఫీచర్‌ను అందరూ వినియోగించుకోవాలని తద్వారా రైలు ప్రయాణాలను మరింత సౌకర్యం చేసుకోవాలని ఆయన కోరారు.

పాస్‌పోర్టు పోయినది

నేను **కుందరపాటి మాణిక్యం**
తండ్రి సూరిబాబు
తేదీ: 31-05-2025న గిడుతూరు నుండి కొండల అగ్రహారం బైక్‌లో వెళ్తుండగా నా పాస్‌పోర్టు పోయింది. నా పాస్‌పోర్టు నెంబర్ **V2595271** నా పాస్‌పోర్టు దొరికిన వారు దయచేసి ఈక్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.

కుందరపాటి మాణిక్యం
సెల్: 8639457995

IN THE HON'BLE COURT OF V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM O.S. 998/2023

Between:
Guardian Investments,
Rep. by its Managing Partner
V.Rajanikanth ...Plaintiff
And:
Dodla Venkata Krishna Kumar
& others ...Defendants

SUMMONS

To,
Defendant No.2:
Tholana Srinivas alias
Tholana Srinivasa Rao,
S/o. late T.Mohana Rao,
R/at D.No.4-43-14, C3,
Mathangi Residency, Pedawaltair,
Near Baba Bazar Super Market,
Visakhapatnam-530017.

Please take notice that the above suit was filed by plaintiff against you for recoveryof an amount of **Rs.11,83,333/-** with subsequent interest and costs and the suit stands posted to **17-06-2025** for your appearance either in person or through an Advocate on the above date at **10:30 A.M.** before the Hon'ble Court of the V Addl. Junior Civil Judge at Visakhapatnam, failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
B. MADHU
V. ANURADHA
D.No.9-41-19/5,
Neha Enclave
Pithapuram Colony,
Visakhapatnam.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.1/2018 IN O.S.74/2015

Between:
Pentakota Swamy Satyanarayana ... Decree Holder
And:
Boddeda Adi Bhavani Sankara Rao
@ Sankar & others ... Judgment Debtor

పైనెంబరు దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఇందలి Judgment Debtors తాలుకా అమలు షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయించ వలసిందిగా DHr కోరుతూపై అమలు గ్రంధమును దాఖలు చేయగా సమరు అమలు గ్రంధము వేలం నిమిత్తం **తే:30-06-2025దీని** వాయిదా అయిఉన్నందున, వేలంపాట యందు పాడుకొనదలచిన వారు **తే30-06-2025దీని ఉదయం గం.10-30 ని॥లకు** పైకోర్టు వారి ఎదుట హాజరై శ్రీకోర్టు వారు జరుపు బహిరంగ వేలం పాటయందు పాల్గొని వేలం షరతులుకు లోబడి పాడుకొనవచ్చును. ఇంకన్ను యితర వివరములు కావలసిన యెడలపైకోర్టులో Deputy Nazar వారి కార్యాలయములో గాని లేదా యీదిగువ తెలిపిన Decree Holder యొక్క అడ్వకేట్ వారి కార్యాలయములో గాని అడిగితెలుసుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరం

Anakapalli District -Anakapalle Registration District- Greater Visakha patnam Municipal Limits, Anakapalle Zone - Anakapalle Town - Avakhandam - Gavarapalem Ward - Wet land of an extent of Ac.0-50 cents out of Ac.1-27 cents covered under patta No.1830, Survey No.12-6B and bounded by:
East : Land of Boddeda Ramakrishna @ Boddeda Seshu Babu and others
West: Property sold by Boddeda Adhi Bahavani Sankarao @ Sankar to Boddeda Murali Krishna
North: Channal and there after Anakapalli to Visakhapatnam road
South: Land acquired by NH-16 and now NH-16 road
D.H.R. Value : Rs. 3,00,000/-
Amin Value : Rs. 5,90,551/-
Market Value : Rs. 82,50,000/-
J.D.R. Value : Rs. Not mentioned

LANKA JAGANNADHAM,
LANKA PARVATEESWAR,
Advocates
Anakapalli.
Anakapalli.
Dt. 30-05-25

BEFORE THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM A.S. 155/2020

Between:
Sri Dukka Appalaraju ...Appellant
And:
Illipilli Bangarayya (Died) & 5 others ...Respondents

NOTICE

To,
R-3: Sri Ellipilli Ramana Babu,
S/o. late Bangarayya,
aged about 32 years,
R/at Dukkavanipalem Village,
H/o. Gambhiram,
Anandapuram Mandal,
Visakhapatnam District-530052.

Please take notice that the above named appellant has instituted the above appeal against the decree and judgment dated 31-08-2020 passed in O.S.202/2019 on the file of the Hon'ble Principal Junior Civil Judge at Bheemunipatnam. You are hereby summoned to appear in the above Court in person or through a Pleader duly instructed and the matter stands posted to **23-06-2025** at **10:30 A.M** for your appearance, in default of your appearance on that day the appeal will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Court Order)
B.N.R.P. BHARGAVA,
N. TRIVIKRAMA RAO @ VIKRAM,
Advocates, Visakhapatnam.
Cell: 98484 15902.

BEFORE THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM A.S. 154/2020

Between:
Sri Dukka Appalaraju ... Appellant
And:
Illipilli Bangarayya (Died) & 5 others ...Respondents

NOTICE

To,
R-3: Sri Ellipilli Ramana Babu,
S/o. late Bangarayya,
aged about 32 years,
R/at Dukkavanipalem Village,
H/o. Gambhiram,
Anandapuram Mandal,
Visakhapatnam District-530052.

Please take notice that the above named appellant has instituted the above appeal against the decree and judgment dated 31-08-2020 passed in O.S.280/2019 on the file of the Hon'ble Principal Junior Civil Judge at Bheemunipatnam. You are hereby summoned to appear in the above Court in person or through a Pleader duly instructed and the matter stands posted to **23-06-2025** at **10:30 A.M** for your appearance, in default of your appearance on that day the appeal will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Court Order)
B.N.R.P. BHARGAVA,
N. TRIVIKRAMA RAO @ VIKRAM,
Advocates
Visakhapatnam.
Cell: 98484 15902.

BEFORE THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM A.S.136/2020

Between:
Sri Dukka Appalaraju ... Appellant
And:
Illipilli Bangarayya (Died) & 5 others ...Respondents

NOTICE

To,
R-3: Sri Ellipilli Ramana Babu,
S/o. late Bangarayya,
aged about 32 years,
R/at Dukkavanipalem Village,
H/o. Gambhiram,
Anandapuram Mandal,
Visakhapatnam District-530052.

Please take notice that the above named appellant has instituted the above appeal against the decree and judgment dated 31-08-2020 passed in O.S.251/2019 on the file of the Hon'ble Principal Junior Civil Judge at Bheemunipatnam. You are hereby summoned to appear in the above Court in person or through a Pleader duly instructed and the matter stands posted to **23-06-2025** at **10:30 A.M** for your appearance, in default of your appearance on that day the appeal will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Court Order)
B.N.R.P. BHARGAVA,
N. TRIVIKRAMA RAO @ VIKRAM
Advocates,
Visakhapatnam.
Cell: 98484 15902.

IN THE HONOURABLE COURT OF THE VIII ADDL DISTRICT JUDGE AT GAJUWAKA. E.P. 30/2022. O.S.11/2016

Between:
M/s. M.R.N.Enterprises. . . . D.Hr.
And:
3. M/s. Apex Encon Projects Pvt Ltd.,
4. Sri Nekkanti Rama Rao . . . J.Drs.
To
1) M/s. Apex Encon Projects Private Ltd., rep.by its Chairman cum Managing Director Sri Nekkanti Rama Rao, Regd. Office situated at D.No.1-54-11, Plot No.HIG-51, Sector-I, M.V.P. Colony, Visakhapatnam.
2) Sri Nekkanti Rama Rao, S/o. late Sattiraju, Chairman cum Managing Director, M/s. Apex Encon Projects Private Ltd., rest-do-.

The D.Hr filed the above E.P against the J.Drs for recovery of damages and arrears of rent by sale of schedule property and the matter is posted to 18-06-2025 for the appearance of J.Drs.-1 & 2.

Please take notice that the above E.P is stands posted to 18-06-2025 to your appearance before the Hon'ble Court at **10.30 A.M. on 18-06-2025** in-person or through duly instructed Advocate in the above E.P, failing which the said E.P will be heard and determined ex-parte.

By order of the Hon'ble Court.
MEKA PATTABHI RAMA RAO,
L.MADHAVI,
K.SUBBALAKSHMI,
Advocates for the D.Hr.
Gajuwaka,
Visakhapatnam-26.
Mobile: 9246625602.
Gajuwaka,
Dt.03/06/2025.

గ్రామాల్లో దాహం కేకలు

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని పలు గ్రామాలకు తాగునీటి అందించిన పైలెట్ ప్రాజెక్టుకు విద్యుత్ లేక నాలుగు రోజులుగా పనిచేయకపోవడంతో సుమారు 20 గ్రామాల్లో దాహం దాహం కేకలు వినిపిస్తున్నాయి. పద్మనాభం పంచాయతీ పరిధి ఇసుకలపాలెం గ్రామంలో ఉన్న పైలెట్ ప్రాజెక్టు మే 30వ తేదీ నుంచి పనిచేయకపోవడంతో గంధవరం, పల్లి, బిహెచ్.పురం, మద్ది, రెడ్డిపల్లి, తునివలస, నేరెళ్లవలస, కొయ్యిపేట, నరసాపురం గ్రామాలకు నీటి సరఫరా కావడంలేదు. దీంతో ఆయా గ్రామాల్లో దాహం కేకలు వినిపిస్తున్నాయి. గోస్తనీ నది పరివాహక తీరంలో ఏర్పాటుచేసిన పైలెట్ ప్రాజెక్టుకు విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో నీటి సరఫరా ఆగిపోయింది. పద్మనాభం గ్రామంలో గ్రామ దేవత బంగారమ్మ పండగ ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కావడం, నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నారు.

రేషన్‌లో అందని కందిపప్పు

ప్రజాశక్తి-కొమ్మాది : జివిఎంసి 5వ వార్డు పరిధి కొమ్మాది శివశక్తి నగర్ డిపో నెంబర్ 361లో బియ్యం, పంచదార బియ్యం మాత్రమే ఇస్తున్నారు. కందిపప్పు ఇవ్వడం లేదు. దీనిపై డీలర్ అనితను వివరణ కోరగా మధురవాడలో కొన్ని డిపోలకు కందిపప్పు వచ్చిందని, భోయపాలెం నుంచి సరఫరా చేసే డిపోలకు మాత్రం కందిపప్పు రాలేదని వివరణ ఇచ్చారు. పక్కనే ఉన్న 28వ డిపోలో బియ్యం, పంచదార, కందిపప్పు ఇస్తున్నారు. కందిపప్పు అన్ని డిపోలకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఎండిఎం మెనూ అమలుపై నేడు శిక్షణ

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం అమలులో భాగంగా మెనూపై వంట పనివారలకు, సహాయకులకు ఈ నెల 4వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక బ్యాంక్ కాలనీలో ఉన్న ప్రకృతి స్కూల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంఇఒలు 1, 2 ఎం.శివరాణి, జయప్రద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వంటకాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.

తమ్మిన భాస్కరరావు కన్నుమూత

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని పాలవలస పంచాయతీ మెట్టమీదపాలెం గ్రామానికి చెందిన తమ్మిన భాస్కరరావు (గురుస్వామి) మృతి చెందారు. తమ్మిన భాస్కరరావు (85) అయ్యప్ప స్వామి భక్తుడు. ఈయన 108 సార్లు మాల వేసి శబరిమల వెళ్లారు. ఆయన సమక్షంలో వేలాది మంది అయ్యప్ప దీక్ష తీసుకున్నారు. భాస్కరరావు 4 సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. భార్య లక్ష్మి, కుమారులు, మణికంఠ, చంటి ఉన్నారు. భాస్కరరావు మృతి వార్త తెలుసుకున్న భక్తులు, గ్రామస్తులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నేడు చందకలో 'జన ఔషధి'

ప్రజాశక్తి -ఆనందపురం : చందక పంచాయతీలోని పందలపాక బిటిబిపి ప్రాంగణంలో బుధవారం 9:30 గంటలకు 'జన ఔషధి" కార్యక్రమం నిర్వహించనున్నామని ఎంపిడిఒ డాక్టర్ వి.జానకి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీభరత్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ అనంతరం నీళ్ల కుండీలు వద్ద ఇరిగేషన్ ఛానల్ ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు.

జూ అభివృద్ధిపై 'మాండై వైల్డ్ లైఫ్' పరిశీలన

ప్రజాశక్తి - ఆరిలోవ : సింగపూర్‌కు చెందిన మాండై వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధుల బృందం మంగళవారం ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలను సందర్శించింది. విశాఖ ఎంపీ శ్రీభరత్ ఆహ్వానం మేరకు మాండ్ వైల్డ్ లైఫ్ గ్రూప్ సిఇఒ మైక్ బార్క్లే, ఆట్రెక్షన్ డెవలప్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ మార్క్ క్రెమెడ్స్, ఎట్రాక్షన్ డెవలప్‌మెంట్ జుయాలజీ సుభాష్ చంద్రన్, ఈకో టూరిజం సీనియర్ మేనేజర్ కెరెన్ ఎన్జ్ కాయితో కూడిన బృందం సభ్యులు, ఎంపీ కలిసి పర్యటించారు. వారికి జూ అధికారులు, అటవీశాఖాధికారులు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాండై ప్రతినిధులు జూలోని పరిసరాలను, జంతువుల ఆవాసాలను నిశితంగా పరిశీలించారు. జూ అభివృద్ధి, నిర్వహణ, పర్యాటక ప్రమోషన్, వన్యప్రాణుల సంరక్షణపై పరిశీలించారు. ప్రస్తుతం జూలో కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రాజెక్టులు, భవిష్యత్తు అవసరాల గురించి బృందానికి జూ క్యూరేటర్ మంగమ్మ వివరించారు. పర్యాటక ఆకర్షణగా విశాఖ జూను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని సింగపూర్ బృందానికి ఎంపీ శ్రీభరత్ వివరించారు.

జూ పార్కులో మాండై వైల్డ్ లైఫ్ ప్రతినిధులతో ఎంపీ శ్రీభరత్

అంతర్జాతీయ ప్రమాణాల పర్యాటక కేంద్రంగా విశాఖ జూ పార్కును తీర్చిదిద్దే దిశగా మాండై వైల్డ్ లైఫ్ గ్రూప్ ప్రతినిధులు పలు సూచనలు చేశారు. అంతర్జాతీయ భాగస్వామ్యంతో విశాఖ జూ అభివృద్ధికి తోడ్పాటు కల్పించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

తైక్వాండో క్రీడాకారుల ప్రతిభ

పతకాలు సాధించిన క్రీడాకారులతో అతిథులు

ప్రజాశక్తి-మధురవాడ : గాజువాక పరిధి నడుపూర్‌లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో యూత్ తైక్వాండో క్లబ్ మధురవాడ తరఫున 36 మంది క్రీడాకారులు పాల్గొని 33 పతకాలు కైవసం చేసుకున్నట్లు న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు పి.అచ్యుతరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.అచ్చింనాయుడు తెలిపారు. సుధీర్, ముఖేష్, గణేష్ కుమార్, జశ్వంత్, జితేష్ కుమార్, నిత్యశ్రీ, జశ్విత, ధనలక్ష్మి, వివేక్ అభిషేయ్, నితేష్‌కుమార్, కౌషిక్, ప్రణీత్‌సాయి, భావనశ్రీ, యోచన, మణికంఠ హిమాన్ష్, ఉదయ్ నిఖిల్, జశ్వంత్ సాయి సూర్య, హర్ష వర్ధన్, మహేష్ బంగారు పతకాలు సాధించగా శ్రీకర్, సత్యనారాయణ, హరిహరన్, దీక్షిత్, కార్తీక్ రోషన్, దీపక్, కేదారినాధ్, శ్యామల, బాలచంద్ర రజత పతకాలు, విశాల్, ఆదిత్య, పవన్, పునీత్, ప్రవల్లిక కాంస్య పతకాలను సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులతో పాటు కోచ్ సురేష్‌ను కనక దుర్గా కేటరింగ్ అండ్ సప్లయర్స్ ప్రొప్రైటర్ కొర్రాయి సురేష్ అభినందించారు.

గ్రామాల్లో వికసిత కృషి సంకల్ప అభియాన్

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని బోని, వెల్లంకి గ్రామాలలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. భారతీయ వ్యవసాయ మంత్రిత్వ శాఖ, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు వ్యవసాయ సంక్షేమ పథకాలపై జిల్లా వ్యవసాయాధికారి కె.అప్పలస్వామి అవగాహన కల్పించారు. ముఖ్యంగా భూసార పరీక్ష ప్రాముఖ్యత, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం, విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం, తెగుళ్ళు, పురుగుల నివారణ చర్యలు, వరి పంటలో నూతన రకాలు (ఎంటియు-1224, 1262, 1318, బిపిటి 2295, 2846 గురించి వివరించారు. ఉద్యానశాఖ పథకాలలో ఆయిల్ పామ్ సాగు, హైబ్రిడ్ కూరగాయల విత్తనాలపై 50 శాతం రాయితీ, డ్రిప్ ఇరిగేషన్, సేంద్రియ వ్యవసాయం, పిఎండిఎస్ కిట్ల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఆర్.సత్యనారాయణరెడ్డి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె.మోహనరావు, వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.రాజ్‌కుమార్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ ఎన్.కిషోర్‌కుమార్, డాక్టర్ టి.కిరణ్‌కుమార్, మండల వ్యవసాయాధికారి సంధ్యా రత్నప్రభ, రైతులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-మధురవాడ : 2026-27 విద్యా సంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నవోదయ ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి పూర్తయినవారు, ఈ ఏడాది 5వ తరగతి చదువుతున్న వారు జులై 29వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. డిసెంబర్ 13న ప్రవేశ పరీక్ష ఉంటుందని వివరించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ వివరాలకు https://cbseitms.rcil.gov.in/nvs ను సంప్రదించాలని సూచించారు.

యోగా శిక్షణ

ప్రజాశక్తి -యంత్రాంగం

ఆనందపురం: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 21న నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి వెల్లంకి పంచాయతీ పరిధిలో మంగళవారం శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని కల్యాణ మండపంలో శిక్షణను సర్పంచ్ ఉప్పాడ లక్ష్మణరావు ప్రారంభించారు. గ్రామ కార్యదర్శి శ్రీరామ్‌మూర్తి మాట్లాడుతూ ఆరు రోజులు పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. యోగా ప్రాథమికాంశాలపై నిపుణుల ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

బుచ్చయ్యపేట : స్థానిక మండల పరిషత్



బుచ్చయ్యపేటలో యోగాసనాలు వేస్తున్న పిల్లలు

సమావేశ మందిరంలో మండల స్థాయి యోగా పోటీలను మంగళవారం నిర్వహించారు ఈ పోటీల్లో 10- 13 సంవత్సరాల మధ్య వయసు గల బాలబాలికలు పాల్గొన్నారు. యోగా ప్రాణాయామం సూర్య నమస్కారాలు తదితర ఆసనాలను వేయించారు. ఈ సందర్భంగా విజేతలను ఎంపిక చేశారు. ఎంపీడీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రిజర్వాయర్‌లో మునిగి యువకుడు మృతి

ప్రజాశక్తి- మాడుగుల : మోదకొండమ్మ జాతరను తిలకించేందుకు విశాఖ నుంచి వచ్చిన యువకుడు ప్రమాదవశాత్తు పాలగెడ్డ రిజర్వాయర్‌లో పడి మతిచెందాడు. సంఘటన వివరాలివి. విశాఖపట్నం అక్కయ్యపాలేనికి చెందిన కెరటాల రోషన్ (18) అను యువకుడు చీడికాడ మండలం ఖండివరం గ్రామానికి చెందిన తన స్నేహితుడు ఇంటికి వచ్చాడు. స్నేహితుడి తాతాగారి ఊరు మాడుగులలో మోదకొండమ్మ జాతర జరుగుతుండడంతో రోషన్‌తో కలిసి వచ్చాడు. మంగళవారం మధ్యాహ్నం 12గంటల సమయంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు స్నేహితులతో కలసి పాలగెడ్డకు వెళ్లిన రోషన్, అక్కడ ప్రమాదవశాత్తు జలాశయంలో మునిగిపోయాడు. తోటి స్నేహితులు కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. దీంతో స్థానిక అధికారులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు సంఘటనాస్థలికి వచ్చి మృతదేహాన్ని వెలికితీశారు.. సమాచారం తెలుసుకున్న రోషన్ కుటుంబసభ్యులు సంఘటనాస్థలికి చేరుకుని కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడు రోషన్‌కు ముగ్గురు అక్కలు ఉండగా, ఆఖరివాడని కుటుంబసభ్యులు విలపించారు. మృతదేహానికి పంచనామా అనంతరం పోస్టుమార్టానిని అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

రోషన్ (ఫైల్)

డివైడర్‌ను ఢీకొట్టిన గూడ్స్ వ్యాన్

ప్రజాశక్తి-గోపాలపట్నం : ఎన్ఎడి కొత్తరోడ్డు గోంగూర హోటల్ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి గూడ్స్‌వ్యాన్ డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో వ్యాను ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. క్లీనర్ కాళ్ల క్యాబిన్‌లో ఇరుక్కుపోగా పోలీసులు స్థానికుల సాయంతో బయటకుతీసి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేశారు.

300 మంచి నీటి బాటిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉక్కునగరం : దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్, మానవ వికాస వేదిక సంయుక్తంగా మంగళవారం భువనేశ్వర్ బెంగళూరు ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ జనరల్ బోగీలు, మహిళలు, వికలాంగుల బోగీల్లో రెండు నిమిషాల సమయంలో 300 మంచి నీటి బాటిళ్లను పంపిణీ చేశారు. ఏప్రిల్ 30వ తేదీ నుంచి జరుగుతున్న ఈ సేవా కార్యక్రమాలలో జెడ్ఆర్‌సిసి సభ్యులు కంచిమూర్తి ఈశ్వర్, మానవ వికాస వేదిక ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఎన్.మూర్తి, దువ్వాడ రైల్వే యోగా అసోసియేషన్ అధ్యక్షుడు వి.జాషువా, ఎగ్జిక్యూటివ్ సభ్యులు అగసంపూడి సీనియర్ సిటిజన్స్ గజేంద్ర, ఎస్ఎం.రఫీ, ఆర్‌పిఎఫ్ సిబ్బంది పి.శ్రీనివాస్, ఆదిల్ నాగేశ్వరరావు, హిమజ, సాహితీ పాల్గొన్నారు.

మహారాజ శ్రీ విజయనగరం ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి కోర్టులో
I.P.No.21/2024

Between :
1. పసుమర్తి శ్రీను
2. పసుమర్తి రూపావాణి ......పిటిషనర్లు
And :
తాట్రాజు అనిల్ వగైరాలు ......రెస్పాండెంట్లు
To:
R.50. రెడ్డి ఫైనాన్స్, ప్రొ॥ రెడ్డి, R/O. ఆంధ్రా బ్యాంక్ దగ్గర, తగరపువలస, విశాఖపట్టణం.
R.52. టి.వి.ఎస్., ఫైనాన్స్, Rep., by బ్రాంచ్ మేనేజర్, పర్సనల్ లోన్, R/O రామాటాకీస్ ప్రక్కన, ఆర్.టి.సి. కాంప్లెక్స్, విశాఖపట్టణం.

పిటిషనర్లు పై నెంబరు గల పిటిషన్ను పై కోర్టులో దాఖలు చేయగా పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసినను సదరు నోటీసులు మీరు అందుకోకుండా ఉన్నందున పై కోర్టువారు ఆర్డరు జారీ చేసిన విధముగా ఈ నోటీసు పత్రికా ప్రకటన మూలముగా జారీ చేయడమైనది. పై నెంబరు గల పిటిషన్ను పైన ఉదహరించిన కోర్టు వారి ఎదుట **తే.25-06-2025దిన ఉదయం గం॥ 10-30 ని॥లకు** మీరు స్వయముగా గాని, లేదా మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ యొక్క అభ్యంతరములను తెలియజేయవలెను. లేని యెడల పై కోర్టు వారు మీకు పరోక్షంగా తీర్మానించుట జరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

P. హరగోపాల్
అడ్వకేట్, విజయనగరం
Cell No.:9440721142

IN THE HONOURABLE COURT OF THE M.A.C.T.-CUM- IVth ADDL. DISTRICT JUDGE FOR SC AND ST (POA) CASES AT VIZIANAGARAM
M.O.P. 234/2025

Between:
Chintha Krishna ......Petitioner
And:
Ijjirothu Vasu and Others ......Respondents

2nd Respondent:
Muppiri Mahesh S/o Dhanaraj, Hindu, aged about 34 years, resident of Kothajalaripeta, Door No.16-10-1/B, Chinna Golla Veedhi, near Vinayaka Temple, Visakhapatnam city., Owner of the vehicle bearing No. AP 31 EG 0545.

Please take notice that the above named petitioners filed the above M.V.O.P 234 /2025 against both of you and others for claiming compensation on account of injuries sustained by the petitioner in a motor vehicle accident and the matter coming for your appearance and stands posted to **02-07-2025**, on that day your personally or through your Advocate attend before the Honorable Court at **10-30 A.M.**, failing which the Honorable Court will be heard and determined in your absence exparte as per Law.

P.S.R.MURTHY
Advocate,
Vizianagaram.
Cell : 94403 45113

ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపేందుకే వెన్నుపోటు దినం

- వైసిపి జిల్లా అధ్యక్షులు కెకె రాజు

ప్రజాశక్తి - యంత్రాంగం

విశాఖ కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపేందుకే వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైసిపి జిల్లా అధ్యక్షులు కెకె.రాజు అన్నారు. బుధవారం వైసిపి తరపున చేపట్టే వెన్నుపోటు దినం కార్యక్రమం అనుమతి కోసం మంగళవారం ఆయన ఆధ్వర్యంలో వైసిపి నాయకులు నగర పోలీస్ కమిషనర్ కార్యాలయానికి వచ్చారు. ఎడిసిపి అడ్మినిస్ట్రేషన్ రాజ్‌కమల్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు గెలుపే లక్ష్యంగా అమలుకాని సూపర్‌సిక్స్ హామీల పేర్లు చెప్పి ప్రజలను మభ్యపెట్టి గెలిచారన్నారు. పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో రాష్ట్రాన్ని అరాచక, అత్యాచార, మద్యాంధ్రప్రదేశ్‌గా మార్చేశారని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ తూర్పు ఇన్‌ఛార్జ్ మొల్లి అప్పారావు, పార్టీ పర్యవేక్షకులు రవిరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.సతీష్‌వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీవత్సవ, జిల్లా అధికార ప్రతినిధి పల్లా దుర్గ పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమంలో స్వల్పమార్పులు చోటుచేసుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. బైక్‌ర్యాలీకి పోలీసుల అనుమతి లేకపోవడంతో సిబిఎం కాంపౌండ్ నుంచి పెదబొడ్డేపల్లి జంక్షన్ వరకు ర్యాలీగానే నిరసన చేపట్టనున్నామన్నారు. ఈ మార్పును ఆందోళనకు వచ్చే వైసిపి శ్రేణులు, ప్రజలు గమనించాలని, బైక్‌లతో కాకుండా మామూలుగానే రావాలని ఉమాశంకర్‌గణేష్ కోరారు.

తగరపువలస : కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 4వ తేదీన భీమిలిలో నిర్వహించతల పెట్టిన 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసిపి భీమిలి నియోజకవర్గ సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం పార్టీ మండల కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినప్పటికీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డివిఎస్ఎస్ఎన్.రాజు, వైస్ ఎంపిపిలు బోని బంగారు నాయుడు, ఎస్ దుర్గాలమ్మ, నాయకులు నాగార్జున, గాడు శ్రీను పాల్గొన్నారు.

పెందుర్తి : మండలంలోని వైసిపి కార్యాలయంలో వెన్నుపోటు దినం పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజు ఆవిష్కరించారు. బుధవారం నిర్వహించనున్న వెనుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

వెన్నుపోటు దినం కోసం అనుమతి కోరుతూ ఎడిసిపి రాజ్‌కమల్‌కు వినతిపత్రం ఇస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు కెకె.రాజు తదితరులు

కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని విరమణ ఉద్యోగుల పోరాట కమిటీ సభ్యులు డిసిహెచ్ వెంకటేశ్వరరావు కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 1573 రోజులకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరంలో సిఐటియుకు చెందిన వివిధ విభాగాల కార్మికులు కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిసిహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, విశాఖ ఉక్కులో జరుగుతున్న కుట్రలను ఎదుర్కొనేందుకు కార్మికుల అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మానసికంగానూ, ఆర్థికంగానూ ఎన్నో అవస్థలు ఎదుర్కొంటూ పోరాడుతున్నారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడటానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు.

కోన తాతారావును సత్కరిస్తున్న ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ యజమానులు

డిసిసిబి చైర్మన్ కోన తాతారావుకు సత్కారం

ప్రజాశక్తి -గాజువాక : డిసిసిబి చైర్మన్ కోన తాతారావును ఏపీ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఆయనను కలిసిన వారిలో అసోసియేషన్ అధ్యక్షులు కరణం కనకారావు, ప్రధాన కార్యదర్శి చట్టి వెంకటరమణ, ట్రెజరర్ ప్రసాదరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బొండా అచ్చిబాబు, నాయుడు, సభ్యులు పాల్గొన్నారు.

సబ్ ప్లాన్ టెండర్లు దళితులకే కేటాయించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎస్‌సి సబ్ ప్లాన్ టెండర్లు దళితులకే కేటాయించాలని విదసం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. రామ టాకీస్ సమీపంలోని అంబేద్కర్ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్‌సి సబ్ ప్లాన్ నిధులతో నడిచే వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, మంచినీటి సరఫరా, విద్యుత్ ప్రాజెక్టులు, హాస్టళ్ళ, రెసిడెన్షియల్ స్కూళ్లకు అవసరమైన సరుకుల సరఫరా టెండర్లను దళితులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2025- 26 బడ్జెట్‌లో ప్రభుత్వం ఎస్‌సి సబ్ ప్లాన్ కింద రూ.20,281 కోట్లు కేటాయించిందని, ఇందులో బీటీ స్కీమ్ కింద రూ.9,000 కోట్లు, మిగిలిన రూ.11,000 కోట్లు పలు శాఖల ద్వారా ఎస్‌సిల అభివృద్ధికి వినియోగించనున్నట్లు చెప్పారు. ఈ నిధులతో చేపడుతున్న ప్రాజెక్టుల్లో ఏవీ దళితుల చేతుల్లో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ ప్లాన్ నిధులతో ఎస్‌సి కాలనీల్లో వేయబోయే రోడ్లు, నీటి ట్యాంకులు, పైపుల నిర్మాణం, ఇళ్ల నిర్మాణం, విద్యుత్ లైన్ల పనులు దళితులకే ఇవ్వాలని డిమాండ్‌చేశారు. రాష్ట్రంలోని 70 సామాజిక సంక్షేమ హాస్టళ్ల, 50 రెసిడెన్షియల్ స్కూళ్లలో చదువుతున్న 1,04,000 మందికిపైగా విద్యార్థులకు సరఫరా చేసే పప్పులు, నూనె, కూరగాయలు, గుడ్లు, మాంసాహార సరుకుల టెండర్లు దళిత వ్యాపారులకు, కాంట్రాక్టర్లకే ఇవ్వాలని కోరారు.

నాస్కామ్ ఉచిత ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తులు

ప్రజాశక్తి- విశాఖపట్నం : ఎయు పరిధిలో విద్యార్థులకు 50000 ఇంటర్న్ షిప్‌లు నాస్కామ్ ఫ్యూచర్ స్కిల్స్ ఆధ్వర్యాన విద్యార్థులకు అందిస్తున్న ఉచిత స్వల్పకాలిక ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిపి రాజశేఖర్ మంగళవారం తన కార్యాలయంలో విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి, ఆంధ్ర విశ్వవిద్యాలయం సంయుక్తంగా నాస్కామ్ సహకారంతో విద్యార్థులకు ఈ ఉచిత స్వల్పకాలిక ఇంటర్న్‌షిప్‌లను అందిస్తున్నట్లు ఆచార్య రాజశేఖర్ తెలిపారు. ఏయూ పరిధిలో 50,000 మంది ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్ షిప్ కల్పిస్తారని, దీనికి ఈ నెల 7వ తేదీలోగా ఉన్నత విద్యా మండలి పోర్టల్‌లో విద్యార్థులు తమ వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

ఘనంగా ఆర్‌కె టౌన్‌షిప్ వార్షికోత్సవం

వార్షికోత్సవంలో కేక్ కట్ చేస్తున్న బాలాజీ, మార్కెటింగ్ సిబ్బంది

ప్రజాశక్తి- గాజువాక : ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ గాజువాక ఆర్‌కె టౌన్‌షిప్ ఆఫీసులో 33వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆఫీస్ మేనేజర్ ఆర్‌కె.బాలాజీ ఆధ్వర్యాన మార్కెటింగ్ సిబ్బంది కేక్‌ను కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌కె.బాలాజీ మాట్లాడుతూ, గడిచిన 33 సంవత్సరాలుగా ఖాతాదారుల సహకారంతో సంస్థ ముందుకు సాగుతుందని తెలిపారు. ఎంతోమందికి సొంత ఇంటి కలను ఆర్‌కె టౌన్‌షిప్ నిజం చేసిందని చెప్పారు. ప్రస్తుతం సబ్బవరం, ఎలమంచిలిలో మంచి వసతులతో కూడిన లే-అవుట్ అందుబాటులో ఉందని తెలిపారు.

సూపర్ సిక్స్ హామీలు అమలుచేయాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి నేతలు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను అమలుచేయాలని కోరుతూ సీతమ్మధార అర్బన్ తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తానన్న హామీని ప్రభుత్వం అమలుచేయాలని డిమాండ్‌చేశారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి కావస్తున్నా సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన సంక్షేమ పథకాల హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకుంటే సిపిఐ మరిన్ని పోరాటాలకు సన్నద్ధం అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెయ్యల నాగభూషణరావు, పడాల గోవింద్, ఎన్.మధురెడ్డి, వాసుపల్లి మల్లయ్య, ఆడారా ఆదినారాయణ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి-గోపాలపట్నం : ఇంటర్నేషనల్ ఇన్విటేషన్ రోల్‌బాల్ ఛాంపియన్ షిప్ -2025 శ్రీలంకలో జరిగిన పోటీల్లో ప్రథమస్థానం సాధించి నగరానికి వచ్చిన క్రీడాకారులను ఎమ్మెల్యే గణబాబు తన క్యాంప్ కార్యాలయంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, కోచ్‌లు పాల్గొన్నారు.

వైభవంగా అప్పన్న నిత్య కల్యాణం

ప్రజాశక్తి-వేపగుంట : సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణం మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్ఠింపజేశారు. పాంచరాత్రాగమశాస్త్ర విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం స్వామి అంతరాలయ దర్శనం కల్పించారు.

ఘనంగా తెలంగాణ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ ఉక్కులోని తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన ఉక్కునగరంలోని 'సీ' భవన్‌లో తెలంగాణ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖ ఉక్కు కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. 1200 మంది బలి దానంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఉక్కు తెలంగాణ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్ మాట్లాడుతూ, ఏటా తమ సంఘం ఆధ్వర్యాన ఉక్కు నగరంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అమరులైన వారిని స్మరించుకోవడం బాధ్యత అన్నారు. విశిష్ట అతిథి సిఐ దాలిబాబు మాట్లాడుతూ, అమరుల త్యాగ ఫలితంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. భూక్యా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎన్.కుమారస్వామి, ప్రతినిధులు జి.మల్లేశం, టి.ప్రభాకర్, ఎన్.నర్సింగరావు, జె.శ్రవణ్‌కుమార్, చంద్రకిరణ్, చంద్రమౌళి, 'సీ' సంయుక్త కార్యదర్శి ఆర్.నరసింహ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య చిత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ డైరెక్టర్ ఎం.సేనాపతి, తక్కెళ్లపల్లి విజయ్ కుమార్, షేక్ అబ్దుల్ రెహమాన్, ఉండవల్లి శ్రీనివాసరావు, మద్ది అప్పలరెడ్డి, మాచర్ల అచ్చయ్య పాల్గొన్నారు.

తెలంగాణ వ్యవస్థాపక దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న చంద్రశేఖర్

ప్రజల భాగస్వామ్యంతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-విశాఖపట్నం : ప్రజలందరి భాగస్వామ్యంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిపి.రాజశేఖర్ అన్నారు. ఏయు విద్యా విభాగం ఆధ్వర్యాన ఈ నెల 5వ తేదీన నిర్వహించే పర్యావరణ దినోత్సవ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆయన తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ, పర్యావరణ హితంగా మన జీవన విధానాన్ని మలచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా నిలిచే బిఇడి, ఎంఇడి విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. తద్వారా వారు పాఠశాల స్థాయి నుంచి చిన్నారులలో పర్యావరణ స్పృహను పెంపొందించడం, సంరక్షించే బాధ్యతను వారికి అందించడం జరుగుతుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ ద్వారా మాత్రమే మానవ మనుగడ సాధ్యపడుతుందనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకొని తదనుగుణంగా నడుచుకోవాలని సూచించారు.

విద్యా విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించడం అందరి బాధ్యత అని చెప్పారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వీలైనంతవరకు ప్రకృతి హిత వస్తువులను ఉపయోగించడం ఎంతో అవసరమని చెప్పారు. సరళ జీవన విధానాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విభాగాచార్యులు ప్రకాష్, డాక్టర్ అలీ, డాక్టర్ ప్రవీణా దేవి, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయంలో సౌకర్యాలు కరువు

తాగునీటికి, మరుగుదొడ్డికి తప్పని ఇబ్బందులు

ప్రజాశక్తి అనకాపల్లి రూరల్

జిల్లా పరిపాలన కార్యాలయం, జిల్లాకే అతిపెద్ద ఆఫీసు కలెక్టర్ కార్యాలయం. అలాంటి కార్యాలయంలో ప్రజలకు కనీస సౌకర్యాలు లేని దుస్థితి. కనీస అవసరాలు తీర్చే సౌకర్యాలను ఏర్పాటు చేయకపోతే జిల్లా ప్రధాన కార్యాలయానికి అర్థం ఏమంటుంది. పరిపాలనపరమైన పనుల బిజీలో కలెక్టర్ ఉండొచ్చు. కార్యాలయం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసే అధికారి అక్కడ లేకపోవడం శోచనీయం.

జిల్లా నలుమూలల నుంచి పౌరులు తమ పనుల నిమిత్తం ఇక్కడికే వస్తారు. రోజు వందలాది మంది వస్తూ ఉంటారు. ఇక ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అర్జీల ఇచ్చే నిమిత్తం అధిక సంఖ్యలో బాధితులు వస్తుంటారు. అంతేనా తమ హక్కుల కోసం ధర్నాలు, ఆందోళనలు చేసే వాళ్ళు కూడా వస్తారు. కాని కలెక్టర్ కార్యాలయానికి వచ్చాక అక్కడ పడే ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ప్రత్యేకంగా ప్రజలు నిరీక్షించేందుకు ఎలాంటి నిర్మాణాలు గానీ ఏర్పాట్లు గాని లేవు. ఏ చెట్టో, పుట్టో చూసుకోవాల్సిందే. తాగునీటికి ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఇక అత్యవసరమైతే సమస్యను తీర్చుకోడానికి మరుగుదొడ్డి కానరాదు. తినేందుకు కూడా ప్రత్యేకంగా క్యాంటీన్ లాంటివి ఏమీ లేవు. ఊరికి చివర రవాణా సౌకర్యాలు లేని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజలకు సౌకర్యాలను కల్పించకపోవడంపై పలువురు పెదవి విరుస్తున్నారు. నగర నడిబొడ్డున ఉండే చాలా కలెక్టర్ కార్యాలయాల్లో అన్ని సౌకర్యాలు ఉంటాయని, ఊరి చివర కొండల్లో ఉన్న ఇక్కడ కనీస ఏర్పాటు చేయకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. ఎండ నుండి సేద తీరాలంటే చెట్లను వెతుక్కోవడమే. అసలు కార్యాలయంలో శుభ్రత అనేది లేదు. పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అనే సందేహాలు లేకపోలేదు. పాములు తిరిగే కొండ ప్రాంతం కావడం కనీసం పరిసరాలను శుభ్రపరచకపోవడం అందరికీ ఇబ్బంది. కార్యాలయం చుట్టూ పరిసరాలు గడ్డితో పిచ్చి మొక్కలతో నిండు ఉంది. నడిచే దారిలో సైతం క్లీన్ లేదు. పరిసరాల పరిశుభ్రతపై ఊక దంపుడు కార్యక్రమాలు చేసే అధికారులు జిల్లా కార్యాలయంలోనే శుభ్రతపై దృష్టి పెట్టకపోతే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

కలెక్టరేట్ ఆవరణలో చెట్లు కింద సేద తీరుతున్న ప్రజలు

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-చోడవరం : విశాఖపట్నం ఆళ్వార్ దాస్ న్యాయ విద్యా పరిషత్ న్యాయ కళాశాలకు చెందిన 1993 రిలీవ్ బ్యాచ్ విద్యార్థులు మంగళవారం చౌడువాడలో కలిశారు. మూడు దశాబ్దాల తరువాత స్నేహితులంతా ఒక్కచోట చేరి, తమ కాలేజీ ముచ్చట్లు, తమ కుటుంబ వివరాలు, పిల్లల చదువులు, యోగ క్షేమాలు ఒకరికొకరు పంచుకున్నారు. కాలేజీ రోజుల్లో చేసిన అల్లరి చేష్టలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. స్థానిక న్యాయవాది బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కాండ్రేగుల డేవిడ్ సారధ్యం ఈ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో న్యాయ వాదులుగా, న్యాయ విభాగంలో వివిధ హోదాలలో స్థిరపడిన వారు పాల్గొన్నారు. ఇక నుండి ప్రతి ఏటా కలవాలని తీర్మానించారు.

బొజ్జన్నకొండ మార్గంలో భారీ వాహనాలను నియంత్రించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రముఖ బౌద్ధ ఆరామ క్షేత్రం బొజ్జన్న కొండమీదు మార్గంలో భారీ వాహనాల రాకపోకలను నియంత్రించాలని సిద్దార్ధ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లానాగభూషణం మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారులు జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మధ్య కాలంలో బొజ్జన్న కొండను సుమారు 15కోట్ల 50 లక్షల రూపాయలతో అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అభివృద్ధి చేశారని, ఇందులో భాగంగా సుమారు 3 కోట్ల రూపాయలతో శంకరం జంక్షన్ నుండి బొజ్జన్న కొండ వరకు గల రోడ్డు మార్గం వేశారని తెలిపారు. అయితే ఈ రోడ్డు మార్గంలో రాత్రి పగలు తేడా లేకుండా వందలాది వాహనాలు, క్వారీ లారీలు, హెవీ వెహికల్స్, మట్టి లోడ్ లారీలు, ఇతర ట్రాన్స్ పోర్ట్ లోడ్ లారీలు రాకపోకలు సాగిస్తున్నాయని తెలిపారు. దీంతో రోడ్డు మార్గం పూర్తిగా పాడై పోయి గోతులు పడి ఏడాది కాలంలోనే శిథిలావస్థకు చేరుకుందని పేర్కొన్నారు. దీంతో సందర్శకులు తమ వాహనాలతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అందువల్ల భారీ వాహనాల రాకపోకలను నియంత్రించాలని కోరారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యాన గోతులు పూడ్చివేత

ప్రజాశక్తి-అనకాపల్లి : పోలీసు శాఖ ఆధ్వర్యాన అనకాపల్లి గుండాల జంక్షన్ నుండి తుమ్మపాల వద్ద ఉన్న బ్లాక్ స్పాట్ వరకూ, కొత్తూరు బ్రిడ్జి ప్రాంతంలో రహదారిపై ఏర్పడిన గుంతలను యంత్రాల సాయంతో పూడ్చి మరమ్మతులు చేపట్టారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, అనకాపల్లి సబ్‌డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి పర్యవేక్షణలో, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకట నారాయణ, ట్రాఫిక్ సిబ్బంది ఈ పనులు చేపట్టారు.

మలేరియాపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియాపై అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ తిరుపతిరావు మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో దోమలు వృద్ధి చెందకుండా నీటి నిల్వలు ఉంచరాదని పేర్కొన్నారు. దోమ తెరలు వాడుట ద్వారా మలేరియా వ్యాధిని అరికట్టవచ్చని చెప్పారు. తీవ్రమైన చలితో కూడిన జ్వరం, ఎక్కువ తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు ఉంటే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి ఉచితంగా మలేరియా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బంది

ఇన్సూరెన్స్ బాండ్లు అందిస్తున్న ఫెడరేషన్ నాయకులు

జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

ప్రజాశక్తి-అనకాపల్లి : జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు బి.ఈశ్వరరావు పేర్కొన్నారు. అనకాపల్లి రోటరీ క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన అనకాపల్లి ప్రెస్ క్లబ్ (ఎఫ్) సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులకు ఫెడరేషన్ నిత్యం అండగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ నిరంతర పోరాటాలు చేస్తుందని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన వారికి అక్రిడిటేషన్లు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 44 చట్టాలలో రెండు చట్టాలు జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించినవి కాగా వీటి విషయంలో కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా ఈనెల 9న రాష్ట్రవ్యాప్తంగా జరుగు నిరసన కార్యక్రమాల్లో జర్నలిస్టులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం అనకాపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులకు ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ బాండ్లను పంపిణీ చేశారు. ఇళ్ల స్థలాలను సాధించుకునేందుకు సీనియర్ జర్నలిస్ట్ బి కొండలరావు నేతృత్వంలో హౌసింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు బి.వెంకటేష్, ఖాదర్, ఎస్ కే చాంద్ బాషా, సిహెచ్ శశికుమార్, పొలిమేర నాగ శ్రీనివాసరావు, పెంటకోట సురేష్, మొల్లేటి గంగాధర్, బి.కొండలరావు, అజయ్, శేఖర్, కోరుబిల్లి గణేష్, నాగు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-కె.కోటపాడు : విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతులు కారణంగా బుధవారం చౌడువాడలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఇ చంద్రశేఖర్ తెలిపారు. గొండుపాలెం ఫీడర్‌కు సంబంధించి చౌడువాడ, మల్లం పాలెం గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ప్లాన్ అర్జీదారుల పట్ల నిర్లక్ష్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అనకాపల్లి : జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కార్యాలయంలో ఇంటి ప్లానుకు అర్జీ చేసుకున్న వారిపట్ల అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని డాక్టర్ శరగడం నూకరాజు మంగళవారం జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావును కలసి ఫిర్యాదు చేశారు. అనకాపల్లి జోనల్ కార్యాలయంలో విఎల్‌టి చెల్లించి గృహ నిర్మాణం నిమిత్తం ప్లాన్ కోసం అర్జీ చేసుకున్న వారిని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని డాక్టర్ నూకరాజు మేయర్‌కు తెలియజేశారు. ఈ విషయాలపై జివిఎంసి రెవిన్యూ విభాగం చీఫ్ కమిషనర్ శ్రీనివాసరావుకి ఇచ్చిన ఫిర్యాదును కూడా మేయర్‌కు తెలియజేశారు.

నాటుసారా రహిత జిల్లాయే నవోదయం 2.0 లక్ష్యం

కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చడమే. నవోదయం 2.0 ప్రధాన ఉద్దేశమని, జిల్లాలో సమూలంగా నాటు సారాను నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటుసారా నిర్మూలనా కార్యక్రమం "నవోదయం 2.0"పై పోలీస్, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, గిరిజన శాఖలతో రెండవ జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. మీటింగ్‌లో ప్రధానంగా ఏ, బి, సి కేటగిరిలో గల 151 నాటుసారా పీడిత గ్రామాలను నాటుసారా రహిత గ్రామాలుగా గ్రామ సభలలో తీర్మానించి సర్టిఫికేట్లు జారీచేయడం జరిగిందని పేర్కొన్నారు. త్వరలోనే నాటుసారా పీడిత మండలాలను కూడా నాటుసారా రహిత మండలాలుగా తీర్చిదిద్దడం జరుగుతుందని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజు అధికారి వి.సుధీర్ కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లారు. అనకాపల్లి జిల్లాలో నాటుసారా తయారీ, రవాణా, అమ్మకం ప్రధాన వృత్తిగా కలిగి వున్న (106) మందిని గుర్తించి వారికి జీవనోపాధి కల్పించే విధంగా తగు చర్యలు చేపట్టాల్సిందిగా జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజు అధికారి జిల్లా కల్లెకర్‌ని కోరగా తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీచేశారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సూర్జిత్ సింగ్, జిల్లా అధికారి వి సుధీర్, జిల్లా అటవీశాఖ అధికారి శామ్యూల్, జిల్లా పంచాయతీ అధికారి శిరీషా రాణి, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచీదేవి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి నాగ శిరీషా, ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ వేతన బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-పరవాడ

మండలంలో ఉపాధి హామీ కార్మికులకు 8 వారాలుగా బకాయి ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని గొర్లివానిపాలెం ఉపాధి హామీ పని ప్రదేశంలో సిఐటియు ఆధ్వర్యాన కూలీలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 8 వారాల నుండి కూలి డబ్బులు చెల్లించకపోతే వారు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ఉపాధి హామీ కార్మికులకు మంచినీరు మజ్జిగ వంటివి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. పనిముట్లు అలవెన్స్, వేసవి అలవెన్స్‌తో కలిపి 40శాతం అదనంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తుందన్నారు. ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని, రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారంగా రూ.309 వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కె.కోటపాడు : బకాయి ఉన్న ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా నాయకులు గండి నాయన బాబు డిమాండ్ చేశారు. మండలంలోని సూరెడ్డిపాలెం గ్రామంలో ఉపాధి కార్మికులతో ఆయన మాట్లాడారు. కేరళ తరహాలో 14 రకాల నిత్యావసర వస్తువులు చౌక డిపోల ద్వారా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వనము సూర్యనారాయణ, ఎర్ర దేవుడు, స్థానికులు సూరెడ్డి అప్పలనాయుడు, ఈర్లే సూర్యనారాయణ, బండారు రామయ్యమ్మ ఈ. దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు నాయనబాబు

సివిను సత్కరిస్తున్న జనసేన నాయకులు

సివిను కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక పోలీస్ స్టేషన్ సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి.రామచంద్రరావును పోలీస్ స్టేషన్‌లో మంగళవారం మండల జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బలిరెడ్డి అప్పారావు, గండి దుర్గాప్రసాద్, కర్రి కనకరాజు, బైలపూడి దేముడు బాబు, సింగంపల్లి శ్రీనివాసరావు, బలిరెడ్డి రామకృష్ణ, గొర్లి కుమార స్వామి, పల్లి మంగరాజు, టి.శేఖర్, జెట్టి ప్రసాద్, పలువురు యువకులు పాల్గొన్నారు.

హెరిటేజ్ పాడి రైతులకు అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట గ్రామంలో హెరిటేజ్ డెయిరీ జోనల్ మేనేజర్ వి దివాకర్ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. హెరిటేజ్ డెయిరీ జోనల్ మేనేజర్ వి దివాకర్‌రావు మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీలో పాలు పోసిన అందరికీ డెయిరీ ద్వారా పాడి పశువులకు కృత్రిమ గర్భధారణ రూ.50కే, అదే విధంగా ఆడపెయ్య పుట్టుటకు రూ.500కే కృత్రిమ గర్భధారణ అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు, మేనేజర్ ఆర్‌వై.నాయుడు పాడి రైతులు పాల్గొన్నారు

ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపించాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు : ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఆసక్తి చూపించాలని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ అన్నారు. మండలం ఉగ్గినవలస గ్రామంలో నూరు శాతం రైతులు ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తున్న విధానాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఉగ్గిన వలస గ్రామం చేపడుతున్న ట్లే మరికొన్ని గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. నవధాన్యాలు వేస్తున్న పంటలను కూడా ఈ పంట ద్వారా నమోదు చేయాలన్నారు. వారాడ గ్రామంలో నవధాన్యాలు సాగు చేస్తున్న పంటలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రకృతి వ్యవసాయ కోఆర్డినేటర్ మాతృనాయుడు , సిబ్బంది మదిరి నాయుడు, వ్యవసాయ సిబ్బంది పూజిత, కళ్యాణి, స్నేహ, సేవిత, కృష్ణవేణి పాల్గొన్నారు.

ప్రమాద బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి-సబ్బవరం : సబ్బవరం మండలం నారపాడు పంచాయతీ బలిజపాలెం గ్రామంలో ఇటీవల జనసేన క్రియాశీల సభ్యుడు కోసూరి సూర్యారావు ప్రమాదవశాత్తు మరణించగా, ఆయన కుటుంబానికి ఐదు లక్షల రూపాయల బీమా చెక్‌ను జనసేన ఎమ్మెల్సీ కె.నాగబాబు చేతుల మీదుగా నామిని మృతుని సతీమణి కోసూరు మంగమ్మకి మంగళగిరిలో అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు బలిరెడ్డి రామకృష్ణ, పల్లి మంగరాజు, జెట్టి అప్పలరాజు, కాపుశెట్టి సత్తిబాబు, సాలాపు శ్రీను, సబ్బవరం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కూటమి ఏడాది పాలన సంబరాలు

ప్రజాశక్తి-సబ్బవరం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ నెల 4న బుధవారం మండల కేంద్రంలోని స్థానిక రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురుగా ఉన్న సాయి నగర్ 50 అడుగుల రోడ్డులో సంబరాలు నిర్వహిస్తున్నట్లు జనసేన మండల నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సంక్రాంతి పండుగ తరహాలో మహిళలకు ముగ్గుల పోటీలు, సాయంత్రం 6 గంటల నుండి దీపావళి మాదిరిగా స్థానిక ఎన్టీఆర్ కూడలిలో దీపాలు వెలిగించి భారీ మందుగుండు సామాగ్రి కాల్చనున్నట్లు చెప్పారు.

అన్నదాత సుఖీభవకు 21,862 దరఖాస్తుల అప్రూవల్

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి బుచ్చియ్యపేట మండలంలో రైతుల నుంచి 24,854 ఆన్లైన్ దరఖాస్తులు వచ్చాయని మండల వ్యవసాయ అధికారి భాస్కరరావు తెలిపారు. వాటిలో 21,862 దరఖాస్తులను అప్రూవల్ చేశామన్నారు. వివిధ సమస్యల కారణంగా 2003 దరఖాస్తులను రెవెన్యూ అధికారులకు పంపించినట్లు చెప్పారు. మృతి చెందిన వారిని, ప్రభుత్వ ఉద్యోగులను, ఇతర అనర్హులను గుర్తించి 984 దరఖాస్తులను తిరస్కరించామని తెలిపారు.

జిల్లాలో 32 శాతం రేషన్ పంపిణీ

జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి

చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ ఇప్పటివరకు 32 శాతం పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. స్థానిక 84వ వార్డు కోట్ని వీధిలో గల 15వ నెంబర్ రేషన్ షాపు పరిధిలో మంగళవారం రేషన్ పంపిణీని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. సరైన కొలతలతో సరుకులు పంపిణీ చేయాలని డీలర్‌ను ఆదేశించారు. వికలాంగులు, కదలలేని స్థితిలో ఉన్నవారికి, వృద్ధులకు ఇంటి వద్దనే సరుకులు పంపిణీపై ఆరా తీశారు. వారందరికీ ఇంటి వద్దనే సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. డిజిటల్ పేమెంట్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రేషన్ షాపు పరిధిలో కదలలేని స్థితిలో ఉన్న విరోతి నాగయ్యమ్మ, కోట నాగమ్మ, వృద్ధులైన చిత్త చంద్రమ్మ, బొడ్డ మంగవేణిలకు వారి ఇంటికి వెళ్లి సరుకులు అందజేశారు. సరుకులు పంపిణీపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలో 1069 రేషన్ షాపులు ఉన్నాయని, వాటి ద్వారా 5.30 లక్షల కార్డుదారులకు సరుకులు పంపిణీ చేసినట్లు చెప్పారు. వృద్ధులు, వికలాంగులు, కదలలేని స్థితిలో ఉన్న వారు సుమారు 66 వేలు మంది ఉన్నారని, వారికి కూడా సరుకులు పంపిణీ 32 శాతం అయినట్లు చెప్పారు. రేషన్ సరుకులు పంపిణీలో సమస్యలు, ఇబ్బందులు ఉంటే ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి షేక్ ఆయిషా, జిల్లా సరఫరా అధికారి కేఎల్ఎన్ మూర్తి, తహశీల్దారు బి విజయ్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ సరుకులు అందిస్తున్న కలెక్టర్ విజయ కృష్ణన్

వృద్ధులు, వికలాంగులకు రేషన్ డోర్ డెలివరీ

ప్రజాశక్తి-వడ్డాది : వృద్ధులు, వికలాంగులకు రేషన్ సరుకులు డోర్ డెలివరీ మంగళవారం బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలో జరిగింది. వడ్డాది రేషన్ షాప్ నెంబర్-9కి సంబంధించిన డీలర్ పిళ్లా చంద్రరావు స్వయంగా వృద్ధులు వికలాంగుల ఇళ్లకు వెళ్లి తంబు వేయించుకొని రేషన్ సరుకులు పంపిణీ చేశారు.

వృద్ధురాలి ఇంటికి వెళ్లి రేషన్ ఇస్తున్న డీలరు

అకేషియా కలప అక్రమ రవాణా?

-ప్రశ్నించిన ఆర్‌టిఐ కార్యకర్తపై వ్యాపారి దురుసు ప్రవర్తన -ఉన్నతాధికారులకు ఫిర్యాదు

వాహనంలో తరలిస్తున్న కలప

ప్రజాశక్తి-యలమంచిలి

ఎటువంటి అనుమతుల్లేకుండా కలప తరలిస్తున్న వ్యాపారిని ఆర్టీఐ కార్యకర్త వేగి వెంకట్రావుపై ప్రశ్నించగా, సదరు కలప వ్యాపారి దురుసుగా ప్రవర్తించడం ఘర్షణ వాతావరణానికి దారి తీసింది. ఈ సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. అనుమతుల్లేకుండా కలప తరలించడం చట్టవిరుద్ధమని ఆర్‌టిఐ కార్యకర్త వెంకట్రావు వాదించడంతో 'నీ దిక్కున్న చోట చెప్పుకో' అంటూ వ్యాపారి రాము దురుసుగా ప్రవర్తించడంతో ఘర్షణ మొదలైంది. రైతు దగ్గర అకేషియా చెట్లు కొనుక్కొని తరలిస్తున్నట్లు వ్యాపారి చెప్పగా, ఆయన దగ్గర రైతుల వివరాలు గాని, అధికారుల అనుమతులుగాని లేవని ఆర్‌టిఐ కార్యకర్త వెంకట్రావు చెప్పారు. సదరు వ్యాపారి రాము పదే పదే ఇలాంటి పనులే చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, డిఎఫ్ఓ, ఫారెస్టు రేంజర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆర్టీఐ కార్యకర్త వేగి వెంకట్రావు వివరించారు. ఇదే విషయాన్ని ఫారెస్టు అధికారులను సంప్రదిస్తే కలప నరకడానికి లైన్‌కొత్తూరు పంచాయతీలో అనుమతిచ్చామని చెప్పగా, వ్యాపారి మాత్రం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దపల్లి నుండి తరలిస్తుండడంతో దీనిపై నిజం నిగ్గు తేల్చాలని ఆర్‌టిఐ కార్యకర్త వెంకటరావు కోరుతున్నారు.

బీట్ ఆఫీసర్ వేణికుమారి వివరణ

ఇదే విషయమై యలమంచిలి ఫారెస్టు కార్యాలయ పరిధి రేగుపాలెం బీట్ ఆఫీసర్ వేణికుమారిని ప్రజాశక్తి వివరణ కోరగా... అధికారులంతా జిల్లా మీటింగ్‌కు వెళ్లారని, తాను మండల సమావేశానికి హాజరయ్యానని, ఈ లోపు ఉదయం వెంకట్రావు అనే వ్యక్తి ఫోన్‌లో కలప తరలిస్తున్న విషయంపై వివరణ కోరారని తెలిపారు. మీటింగ్‌ల మూలంగా బిజీగా ఉండడం చేత, రాత పూర్వకంగా అనుమతులివ్వలేదని, లైన్ కొత్తూరులో రైతుల నుండి అకేషియా చెట్లు కొనుక్కొని తరలిస్తున్నట్లు వ్యాపారి మాట మాత్రంగా చెప్పడం జరిగిందని తెలిపారు. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తానని, వారి సూచనల మేర తదుపరి చర్యలు తీసుకుంటామని రేగుపాలెం బీట్ ఆఫీసరు వేణికుమారి తెలియజేశారు.

విద్యుత్ వినియోగదారుల ఇబ్బందులపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని కోరుతూ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ ప్రసాద్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ మాట మాటకి కరెంటు బిల్లులు పెంచుతున్న విద్యుత్ శాఖ ప్రజల సమస్యలపై దృష్టి సారించకపోతే ఎలా అని ప్రశ్నించారు. విద్యుత్ సరఫరాలో తరచూ రాత్రి సమయాల్లో హెచ్చుతగ్గులు వస్తున్నాయని, దీంతో చిన్న పిల్లలు వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నేతలు బొడ్డేడ అప్పారావు, చిన్నియాదవ్, కొల్లి చిన్నఅప్పారావు, ఆడారి బుచ్చి రాము, బొబ్బిలి గోవిందరాజు, వాసుపల్లి తాతయ్యలు, దాడి నూక అప్పారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి మోహనరావు

ఖరీఫ్ పంటలపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-మునగపాక : మండలంలోని వాడ్రాపల్లి గ్రామ సచివాలయంలో బిసిటి కృషి విజ్ఞాన కేంద్రం, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోమంగళవారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి వ్యవసాయ అధికారి మోహనరావు ఖరీఫ్ కాలానికి రైతులకు వరి సాగు గురించి సూచనలు చేశారు. పచ్చి రొట్ట ఎరువుల గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి జ్యోష్ణ కుమారి, కృషి విజ్ఞాన కేంద్రం భూసార శాస్త్రవేత్త బి శ్రీహరిరావు, పశు వైద్య శాస్త్రవేత్త డాక్టర్ విజయ రాజ్ఞి తదితరులు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, మల్లవరం, నాగవరం, వాడ్రపల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

వైభవంగా ఎరకాలమ్మ పండగ మహోత్సవం

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి మండలం రైవాడ గ్రామంలో శ్రీఎరకాలమ్మ తల్లి అమ్మవారి పండగ మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. 13 సంవత్సరాల తర్వాత పండగ జరగడంతో గ్రామంలో ఇళ్లన్నీ బంధుమిత్రులతో కలకల్లాడాయి. అమ్మవారిని వేకువజాము నుంచి భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. డాన్స్ బేబీ డాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చల్లా నానాజీ ఆహ్వానం మేరకు ఉత్తరాంధ్ర పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, గాదె శ్రీనివాసులునాయుడు రైవాడ గ్రామానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు, డీసీసీఎం చైర్మన్ కోట్ని బాలాజీ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకట రమణ, దొగ్గ దేముడునాయుడు, రైవాడ మాజీ సర్పంచ్ చల్లా తాతీయులు, భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుక్క ఈశ్వరరావు తదితరులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

మండల కేంద్రం దేవరాపల్లిలో శ్రీసన్యాసమ్మ తల్లి ఒడ్డు పండగను ఆలయ ధర్మకర్త వరదప్పరెడ్డి లలిత నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పసుపు,కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

క్రైస్తవులు ఐక్యంగా మెలగాలి

ప్రజాశక్తి-వడ్డాది : క్రైస్తవులందరూ ఐక్యతగా మెలగాలని రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు అన్నారు బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలోని జాన్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తాతయ్య బాబు పాల్గొని మాట్లాడారు. చర్చ్ పాస్టర్లు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. గ్రామ టీడీపీ పట్టణ అధ్యక్షులు దొండా నరేష్, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.

దళిత సాహిత్యాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేశ మూలవాసుల చరిత్ర అయిన దళిత సాహిత్యాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని ప్రజా వాగ్గేయకారుడు ఆతవ ఉదయభాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో మంగళవారం దళిత సాహిత్యం 'గడుసు తుమ్మెదలు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పోరాట చరిత్రను 2025లో 50 వేల పుస్తకాలను ప్రజలకు ఉచితంగా అందిస్తామని తెలిపారు. కులములన్నీ కూలిపోయెను, మతములన్నీ మాసిపోయెను, జ్ఞానమొక్కటే మిగిలిపోవునని అంబేద్కర్ ఆశయ సిద్ధి కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల ప్రతినిధులు కాటపల్లి అప్పారావు, సబ్బవరపు మాలిబాబు, కంచిమాల అప్పారావు, పోటేల చంటి, కంకడాల సన్నిబాబు, ఉల్లి శ్రీను, కాటపల్లి శ్రీను, బస్సు తేజ, కాటపల్లి చిన్నారావు, ఉల్లి దేముళ్ళు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గుడుసు తుమ్మెదలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రమాదపుటంచున సిగ్నల్ ల్యాంప్స్

• ఒరిగిపోయి, విరిగేందుకు సిద్ధంగా ఉన్న పలు స్తంభాలు • భయాందోళన చెందుతున్న స్థానికులు

మొదట్లో తుప్పు పట్టి కూలేందుకు సిద్ధంగా రోడ్డు మధ్యలో ఉన్న స్తంభం

ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్.: స్థానిక అబీద్ సెంటర్ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ముందు, అంబేద్కర్ విగ్రహం పక్కన ఏర్పాటుచేసిన సిగ్నల్ బ్లింకింగ్ లాంప్ స్తంభాలు తుప్పు పట్టి నేలకొరిగేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఏ సమయంలోనైనా నేలకొరగవచ్చు. నిత్యం రద్దీగా ఉండే అబీద్ సెంటర్‌లో ప్రమాదభరితంగా ఉన్న సిగ్నల్ ల్యాంప్స్‌తోఎపుడు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని పట్టణ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ప్రధాన రహదారిలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణ లక్ష్యంగా పదేళ్ల క్రితం వాహనాలను సిగ్నల్స్ ఇచ్చేందుకు సోలార్ బ్లింకింగ్ దీపాలు ఏర్పాటు చేశారు. నర్సీపట్నం ప్రధాన రహదారుల్లో రోడ్డు మలుపు ప్రాంతాల్లో, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. అందులో అబీద్ సెంటర్‌లోని ఈ స్తంభాల్లో ఒకటి పూర్తిగా ఒరిగిపోయింది ఇంకొకటి పూర్తిగా తుప్పు పట్టి నేల పడేందుకు సిద్ధంగా ఉంది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఎవరి మీద అయినా పడిపోయిందంటే ప్రమాదం జరగొచ్చని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదభరితంగా మారిన సిగ్నల్ స్తంభాలను మార్పుచేయాలని పలువురు కోరుతున్నారు.

అబీద్ సెంటర్‌లో ఒరిగిపోయిన సిగ్నల్ స్తంభం

మాల యువత అభ్యున్నతికి చేయూత

• రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ విజయకుమార్

మాట్లాడుతున్న విజయకుమార్

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ఎస్‌సి మాల యువతకు రానున్న రోజుల్లో మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్ అన్నారు. మూడు రోజుల ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా మంగళవారం విశాఖపట్నం ఎస్‌సి కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం స్థానిక నేతలతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళుతున్నారన్నారు. విజన్ 2047 విజన్‌లో భాగంగా ప్రతి ఇంటా ఒక పారిశ్రామికవేత్త ఉండాలనే సంకల్పం మేరకు సామాజిక వర్గంలోని ప్రతి ఒక్కరికీ ఎస్‌సి కార్పొరేషన్ సహాయంతో జీవనోపాధి కల్పించి, భవిష్యత్తులో వృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సందర్శించి, ఎక్కడ ఎటువంటి యూనిట్లు ప్రారంభించాలి, ఎవరికి ఎలాంటి చేయూత అందించాలని అంశాలపై సలహాలు సూచనలు తీసుకుంటున్నామన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన 29 పథకాలను తిరిగి పునరుజ్జీవింపజేయడంతోపాటు, గత ప్రభుత్వ హయాంలో దారి మళ్లిన ఎస్‌సి కార్పొరేషన్ రుణాల నిధులు సద్వినియోగానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయంఉపాధి రుణాలు, ఇతర ప్రోత్సాహకాలను అందించి, పూర్వవైభవానికి కృషి చేస్తానన్నారు. సమీక్ష సమావేశంలో మాల కార్పొరేషన్ డైరెక్టర్లు కొండ్రు మరిడయ్య, సబ్బవరపు గణేష్ పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివదత్త, ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సత్య పద్మ, సంబంధిత అధికారులు భాస్కర్ పాల్గొన్నారు.

మాలల సమస్యలపై వినతి

నర్సీపట్నం టౌన్: విశాఖ జిల్లాలో పర్యటిస్తున్న రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్‌కు నర్సీపట్నం నియోజకవర్గ దళిత నాయకులు, కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్య, ఛిట్ల చలపతి, సహదేవుడు, నక్కపల్లి నూకరాజు పలు సమస్యలపై విన్నవించారు. గత టిడిపి హయాంలో దళితుల భూముల్లో సాగునీటి బోర్లు వేసినా, వాటిని విద్యుత్ కనెక్షన్లు ఇవ్వక వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అంబేద్కర్ విదేశీ విద్య. భూమి కొనుగోలు పథకం అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన 29 పథకాలను పునరుద్ధరించి, ఎస్‌సి మాల యువతకు కార్పొరేషన్ ద్వారా న్యాయం చేయాలని కోరారు. జిఒ 77 రద్దుచేసి ఫీజు రీయింబర్స్మెంట్ నేరుగా కాలేజీలకు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

జగనే పెద్ద వెన్నుపోటుదారుడు

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైఎస్.జగన్మోహన్ రెడ్డినే అత్యంత పెద్ద వెన్నుపోటుదారుడని టిడిపి నేతలు విమర్శించారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మంగళవారం వారు పలుచోట్ల సమావేశాలు నిర్వహించి జగన్‌పై విరుచుకుపడ్డారు.

• పలుచోట్ల సమావేశాల్లో టిడిపి నేతలు

మాట్లాడుతున్న గండిబాబ్జి, చిత్రంలో సీతంరాజు సుధాకర్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వం ఒక్క హామీ కూడా అమలు చేయలేదని జగన్ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, టిడిపి విశాఖ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి ఖండించారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెన్నుపోటు దినం నిర్వహించే నైతికహక్కు వైసిపికి లేదని, జగనే పెద్ద వెన్నుపోటుదారుడని ఆరోపించారు. శివకుమార్‌కు వెన్నుపోటు పొడిచి పార్టీని జగన్ తీసుకున్నాడన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎన్‌టిఆర్ వైద్యసేవ చైర్మన్, పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ సీతంరాజు సుధాకర్ పాల్గొన్నారు.

తాను అధికారంలోకి వస్తే ప్రతి ఏటా మెగా డిఎస్‌సి ఇస్తానని మాట ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తదుపరి ఐదేళ్ల పాటు ఒక్క టీచర్ పోస్టునూ జగన్మోహన్ రెడ్డి తీయలేదని ఎపి నిరుద్యోగ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత్ కుమార్ ఆరోపించారు. విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు.

తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యాన నిరసన

దేశంలోనే అతిపెద్ద వెన్నుపోటుదారుడు జగనేనని పేర్కొంటూ తెలుగు మహిళ విశాఖ జిల్లా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.

అనకాపల్లి రూరల్ :.జగన్మోహన్‌రెడ్డి ఆస్తికోసం తల్లిని చెల్లిని ఇంటి నుండి గెంటివేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీష్ ఆరోపించారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బోడి వెంకటరావు, కుప్పిలి జగన్, విల్లూరి రమణబాబు, బర్నికాన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గోపాలపట్నం : వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్ అడ్రాస్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డేనని ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు పేర్కొన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచింది ఎవరన్నారు. కార్యక్రమంలో 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్, నాయకులు నరవ అనూష, నారిపిన్ని సత్తిరాజు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వెన్నుపోటుకు పేటెంట్ జగన్‌రెడ్డి

కోటవురట్ల : వెన్నుపోటు, గొడ్డలి వేటుకు పేటెంట్ వైసిపి అధినేత జగన్ రెడ్డేనని, గడచిన ఐదేళ్లలో చేసిన కుంభకోణాలు, అక్రమాల నుంచి ప్రజల చూపు మళ్లించేందుకే లేనిపోని కారణాలతో రోడ్లెక్కి డ్రామాలాడుతున్నారని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు ఆరోపించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ, ఏడాదిలోనే 70 శాతం ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని, లక్షల కోట్లు సంపాదించి, రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు, కుటుంబ సభ్యులకు గొడ్డలివేటు వేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కుతుందన్నారు .అవినీతి, అక్రమాలకు కేరాఫ్ నిలిచిన జగన్ అండ్ కో జైళ్లకు వెళ్లడం ఖాయమన్నారు.

పుస్తక పఠనంతో ప్రయోజనం

గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-గొలుగొండ : పుస్తక పఠనంతో విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలున్నాయని లైబ్రేరియన్ రాజబాబు అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం సందర్భంగా విద్యార్థులచే బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. అనంతరం దేశ భక్తి గీతాల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి రాజబాబు మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరం విజయవంతంగా కొనసాగుతుందన్నారు.

కశింకోట : మండలంలోని తాళ్లపాలెం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. అనంతరం తెనాలి రామకృష్ణ కథలు చదివి వినిపించారు. అందులో సారాంశం తెలియజేశారు. విద్యార్థులచే నీతి కథలు చదివించారు. బంగారయ్యపేట స్కూల్ ఉపాధ్యాయుడు బొదపు నరసింహమూర్తి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జగన్ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా మంగళవారం గ్రంథాలయం అధికారిని వి.శిరీష ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛఆంధ్ర అను అంశంపై విద్యార్థులచే డ్రాయింగ్ వేయించారు. విద్యార్థులకు పర్యావరణం-పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. రిటైర్డ్ అధికారి రత్నకుమార్, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

ములగాడ : పుస్తక పఠనం వల్ల విషయ పరిజ్ఞానం పెరగడమే కాక, విశ్లేషణా శక్తి, విమర్శనాశక్తి, సమస్యా పరిష్కార శక్తి అభివృద్ధి చెందుతాయని ములగాడ మండల విద్యాశాఖాధికారి వెంకట్రావు చెప్పారు. మల్కాపురం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న బాలల వేసవి శిక్షణా శిబిరంలో మంగళవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, పుస్తకాలు ఎక్కువగా చదవడం వల్ల భావప్రకటనా శక్తి పెరుగుతుందని, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. చిన్న వయసులో చదివిన విషయాలు ఎప్పటికీ మర్చిపోమని, అందుకే ఆ వయసులోనే ఎక్కువ పుస్తకాలు చదవాలని సూచించారు. పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ, బాలలు క్రమశిక్షణతో, బాధ్యతగా ఉండాలన్నారు. వార్తాపత్రికలను నిరంతరం చదవడం, సామాజిక సమస్యలపై అవగాహన కలిగి ఉండడం చిన్నారులకు ఎంతో అవసరం అన్నారు. గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్, జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి ప్రసంగించారు. బాలలు నృత్యాన్ని, ప్రాజెక్టులు తయారు చేయడాన్ని అభ్యసించారు.

సోలార్ వాటర్ ప్లాంట్లకు మరమ్మతులు

ప్రజాశక్తి-హుకుంపేట : మండలంలోని నాలుగు గ్రామాల్లోని సోలార్ మంచినీటి పథకాలకు నాలుగేళ్ల తర్వాత మోక్షం లభించనుంది. ఏర్పాటైనా ఏడాదిలోనే మరమ్మతులకు గురై మూలకు చేరిన ఈ పథకాల మరమ్మతులకు తాజాగా నిధులు మంజూరుకాగా, పనులు చేపడుతున్నారు. దీంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో. పట్టం పంచాయతీలోని కుమ్మరిపుట్టు, గంగూడి, అమనగిరి, బూరువలస గ్రామాల్లో సోలార్ ప్లాంట్‌ల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయని, ఒక్కో పథకాన్ని రూ.1.30 లక్షలతో బాగుచేయనున్నట్లు ఆర్‌డబ్ల్యుఎస్ జూనియర్ ఇంజినీర్ జగదీష్ తెలిపారు గంగూడి గ్రామంలో సోలార్ వాటర్‌ప్లాంట్ మరమ్మతు పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. వైసిపి హయాంలో నిర్మించిన ఈ పథకం పట్టుమని కొన్నాళ్లయినా నీరు ఇవ్వకముందే మరమ్మతుకు గురై మూలకు చేరింది. దీంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్న స్థానిక గిరిజనులు పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎటువంటి స్పందన లేదు. దీంతో నాలుగేళ్లుగా ఈ పథకం మూలకు చేరింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాగునీటి పథకాల మరమ్మతులపై దృష్టి పెట్టి నాలుగు పథకాలకు నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఆర్‌డబ్ల్యుఎస్ జూనియర్ ఇంజినీరు జగదీష్ పర్యవేక్షణలో మరమ్మతు పనులు చేస్తున్నారు

వైభవంగా మోదకొండమ్మ జాతర

- అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ

ప్రజాశక్తి- మాడుగుల : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం మాడుగల మోదకొండమ్మ జాతర మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నాలుగు గంటల నుండి అమ్మవారిని పూలమాలలతో అలంకరించి కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తర్వాత భక్తులకు దర్శనభాగ్యం కల్పించగా, ఇళ్ల వద్ద పూజించిన ఘటాలను పట్టుకొని ఆలయానికి బయలుదేరి మొక్కులు ముడుపులు చెల్లించుకున్నారు. వేకువజాము నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఒకేరీతిన భక్తులు తాకిడి ఉండడంతో ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లతో ఎటువంటి ఇబ్బంది లేకుండా పోయింది. ఎండ తీవ్రతను దష్టిలో పెట్టుకొని ఆర్యవైశ్య సంఘం సభ్యులు, పెరుమాళ్ళ వెంకటరావు కుమారుడు శివమణికంఠ పేరుమీద భక్తులకు ఉచిత అన్నసమారాధన నిర్వహించారు. పలువురు స్వచ్ఛంద సంస్థలు గ్రామ పెద్దలు ఎక్కడకక్కడే దారి పొడుగునా చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. జాతర మహోత్సవంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎస్సై జి నారాయణరావు పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు. శతకం పట్టు వద్ద కొలువై మోదకొండమ్మ అమ్మవారిని, పాదాలను సాయంత్రం తిరిగి ప్రధాన ఆలయానికి ఊరేగింపుగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో తీసుకొని వచ్చారు.

మోదమ్మ దర్శనానికి వచ్చిన నేతలను సత్కరిస్తున్న ఆలయ కమిటీ

మోదమ్మను దర్శించుకున్న ప్రముఖులు

జాతర సందర్భంగా మాడుగల మోదకొండమ్మను పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్ దంపతులు, మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ ఇతర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి ఆలయ గర్భగుడిలో ప్రత్యేక పూజల అనంతరం దుశ్శాలువా, అమ్మవారి మెమొంటోలతో సత్కరించారు.

జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో దక్ష్ తయాలియాకు 15వ ర్యాంకు

దక్ష్ తయాలియా

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జెఇఇ అడ్వాన్స్డ్ -2025లో వేదాంత విద్యా సంస్థ విద్యార్థులు ర్యాంకుల పంట పండించారనిసంస్థ సహ వ్యవస్థాపకుడు ఆనంద ప్రకాష్ తెలిపారు. మంగళవారం సిరిపురంలోని టైకూన్ హోటల్‌లో మీడియాతో మాట్లాడుతూ తమ విద్యా సంస్థకు చెందిన దక్ష్ తయాలియా అనే విద్యార్థికి జాతీయ స్థాయిలో 15వ ర్యాంక్ లభించిందన్నారు. దీంతోపాటు తమ సంస్థలో శిక్షణ పొందిన మరొక విద్యార్థి ప్రఖర్ సింగ్‌కు జాతీయ స్థాయిలో 92 ర్యాంకు వచ్చిందన్నారు. 100 లోపు 8, 500 లోపు 25, ఐదువేల లోపు 83 మంది ర్యాంకులు సాధించి తమ సంస్థ విద్యార్థులు ప్రతిభ చాటారన్నారు. ప్రతి ర్యాంకు వెనక అధ్యాపకుల పట్టుదల, నమ్మకం, తెలివైన, కృషి ఉందన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను వేదాంత సంస్థ సిఇఒ వంశీకృష్ణ అభినందించారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా కుమార్‌రాజు

జెసిని కలిసిన జెడ్‌జిఎస్ కార్యదర్శి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా బి. కుమార్‌రాజు మంగళవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌ఛార్జ్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్‌ను ఆయన చాంబరులో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, అభినందించారు.

దోమల నియంత్రణపై అవగాహన

గొలుగొండలో నిర్వహిస్తున్న అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-గొలుగొండ : దోమల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గొలుగొండ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ అన్నారు. మంగళవారం మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమల వ్యాప్తి అరికట్టవచ్చున్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని సూచించారుకార్యక్రమంలో సీహెచ్‌ఓ ప్రసాద్, సూపర్‌వైజర్ నాయుడు, హెచ్‌వి అరుణ, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట : మలేరియా నివారణ మాసోత్సవాల సందర్భంగా బుచ్చంపేట పిహెచ్‌సి వద్ద 'మలేరియా అంతం మనతోనే సాధ్యం' నినాదంతో ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఇంటి చుట్టూ మురుగునీరు నిల్వలు ఉండరాదని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని, వారానికి ఒకసారి ఫ్రైడే డ్రైడే పాటించాలని సూచించారు. దోమల నివారణ ద్వారా డెంగీ, మలేరియా, ఫైలేరియా ఇంకా అనేక వ్యాధులు దరిచేరకుండా చూడొచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్‌ఇఒ నూకరాజు, పిహెచ్‌ఎన్ సత్యనారాయణమ్మ, హెచ్‌వి సన్యాసమ్మ, ఆశా కార్యకర్తలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్యంతో అధిక దిగుబడులు

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ప్రజాశక్తి-నక్కపల్లి : కొబ్బరి సాగులో సమగ్ర యాజమాన్య చర్యలు పాటించడం ద్వారా నాణ్యమైన అధిక దిగబడి సాధించవవచ్చనని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు సూచించారు. మంగళశారం మండలంలోని పెద తీనార్ల, లక్ష్మీపురం గ్రామాల్లో బిసిటి-కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా రైతులకు కొబ్బరి సాగుపై అవగాహన కల్పించారు .వాణిజ్య పంటల పరిశోధన సంస్థ, (రాజమండ్రి) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె ప్రభాకర్ మాట్లాడుతూ కొబ్బరి వంటి దీర్ఘకాలిక తోటలలో విత్తన ఎంపిక చాలా కీలకమని, నాణ్యమైన రకాలను, పొట్టి రకాలను ఎంపిక చేసుకోవడం ద్వారా కాయల దింపు సులభంగా ఉంటుందన్నారు. బిసిటి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బండి నాగేంద్రప్రసాద్, డాక్టర్ ఎం.శివ మాట్లాడుతూ కొబ్బరిలో తట్టుకాయల నియంత్రణ, కొమ్ము పురుగు, ఎర్రముక్కు పురుగు, బంక తెగులు, తెల్ల దోమల యాజమాన్య చర్యలను వివరించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు టి రాము, యస్ కొములు, రాజు,సత్యనారాయణ, వీరబద్రం, రాజుబాబు అభ్యుదయ రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

బాణసంచా తయారీ కేంద్రం తనిఖీ

తనిఖీ చేస్తున్న మండల స్థాయి అధికారులు

ప్రజాశక్తి -కోటవురట్ల : మండలంలో ఎండపల్లి ప్రధాన రహదారిని అనుకొని ఉన్న బాణసంచా తయారీ కేంద్రాన్ని మంగళవారం మండల స్థాయి అధికారులు తహసిల్దార్ తిరుమల బాబు, స్థానిక ఎస్ఐ రమేష్, ఇఒపిఆర్‌డి రఘురాం, తనిఖీలు నిర్వహించారు, ప్రధాన రహదారికి సమీపంలో బాణ సంచా తయారీ కేంద్రం నిర్వహించడం తగదని తక్షణమే వేరే ప్రాంతంలోకి మార్చాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా తయారీ కేంద్రం సమీపంలోనే గ్యాస్ గోదాము ఉండడం వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, అంతేకాక ప్రమాదం జరిగితే దాని తీవ్రత అధికంగా ఉంటుందని సూచించారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక పంపించనున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు తదుపరి చర్యలు చేపడతామన్నారు.

టిడ్కో ఇళ్లను పంపిణీ చేయరా?

- కూటమి పాలనకు ఏడాదైనా కలగని మోక్షం
- ఏళ్ల తరబడి లబ్ధిదారుల ఎదురుచూపులు
- బ్యాంకు రుణ వాయిదాలకు నోటీసులపై ఆవేదన

నర్సీపట్నంలో పంపిణీకి నోచుకోని టిడ్కో గృహ సముదాయం

ప్రజాశక్తి - నర్సీపట్నం టౌన్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి కావస్తున్నప్పటికీ పట్టణంలో టిడ్కో బాధితులకు గృహాల పంపిణీ నేటికీ చేపట్టకపోవడంపై ఆందోళన, ఆవేదన వ్యక్తమౌతోంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇళ్ల పంపిణీ జరుగుతుందని ఎంతగానో సంబరపడ్డ లబ్ధిదారులకు, ఏడాదైనా ఎటువంటి చర్యలు లేకపోవడంపై కలవరం చెందుతున్నారు.

గతంలో టిడిపి హయాంలోనే నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలోని బలిఘట్టం, బయ్యపురెడ్డిపాలెంలో రూ. 250 కోట్ల వ్యయంతో 2,448 ఇళ్ల నిర్మాణాలకు పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (టిడ్కో) పూనుకోగా, వివిధ కారణాల వల్ల వీటిలో 1824 ఇళ్లు మాత్రమే సిద్ధం చేశారు. వీటిని పూర్తిచేసి పదేళ్లు గడుస్తున్నా నేటికీ లబ్ధిదారులకు పంపిణీ జరగలేదు. టిడిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును చేపట్టడంలో వైసిపి పాలనలో మొదటి నాలుగేళ్లు దీనివైపు కన్నెత్తి చూడకపోగా, చివరి ఏడాదిలో టిడ్కో గృహసముదాయాలకు రంగులు వేసి, పంపిణీ చేస్తున్నట్లు హడావిడి చేశారు. అయితే లబ్ధిదారులకు మాత్రం ముట్టజెప్పలేదు.

మరోవైపు టిడ్కో ఇళ్ల నిర్మాణ సమయంలోనే లబ్ధిదారునివాటా, ప్రభుత్వసాయంపోను ఇళ్ల నిర్మాణాలకు వెచ్చించినదాదాపు 30శాతం నిధులను అప్పట్లోనే లబ్ధిదారుల పేరిట బ్యాంకుల్లో రుణం తీసుకున్నారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లు లబ్ధిదారులకు అందజేయకపోగా, వాటికోసం చేసిన అప్పులను వడ్డీలతో కలిసి వాయిదాలుగా చెల్లించాలని బ్యాంకర్లు నోటీసులు పంపడంపై లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.

గృహ సముదాయంలో కానరాని సౌకర్యాలు

బలిఘట్టం, బయ్యపురెడ్డిపాలెం టిడ్కో గృహ సముదాయంలో కొన్నిచోట్ల మాత్రమే ప్రధాన రహదారుల నిర్మాణం చేపట్టగా, బ్లాక్‌ల మధ్య అంతర్గత రహదారుల నిర్మాణం జరగాల్సి ఉంది. మురుగుదొడ్ల సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం, తాగునీటి ట్యాంకుల నిర్మాణం అసంపూర్తిగా ఉన్నాయి. మురుగు కాల్వల నిర్మాణం కూడా కొంతమేరే జరిగింది. విద్యుత్తు లైన్లు పూర్తి చేయాల్సి ఉంది. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2018 మార్చిలో ఇళ్లకు శంకుస్థాపన జరిగింది. పదిహేను నెలల్లో పనులన్నీ పూర్తి చేయాలని అప్పట్లో లక్ష్యంగా తీసుకున్నారు. అప్పట్లోనే కొన్ని బ్లాక్ ల నిర్మాణం పూర్తయింది. రంగులు కూడా వేశారు. వైసిపి అధికారానికి వచ్చాక రంగులు మార్చారు గాని ఇల్లు పంపిణీ జరగలేదు. ఇప్పటికైనా ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా టిడ్కో ఇళ్లకు మోక్షం కలిగించి, పంపిణీ చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. దీనిపై సిపిఎం ఇతర వామపక్షాలు ఆందోళనలు, విజ్ఞాపనలు చేసినా పాలకుల్లో కదలిక లేకపోవడంపై ఆందోళన వ్యక్తమౌతోంది.,